


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 346 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 20 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :346 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 20 AUGUST 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## విపక్షాల ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు తేజం!

- ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి
- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ రెడ్డి
- ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా
- ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీ
- ఏకగ్రీవం చేయాలన్న అధికార పక్షం ఆశలకు గండి



వివరాలు 2లో..

## కోటాలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు గ్రీన్ సిగ్నల్

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే

పెన్ పవర్ డెస్క్: రాజస్థాన్‌లోని కోటా-బురిడీ లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి

వివరాలు 2లో..



## తాడిపత్రికి వీసా కావాలా?.. ప్రజలు అడ్డుకుంటే నా ఇల్లు రాసిస్తా

### జేసీపై కేతిరెడ్డి పెద్దారెడ్డి ఫైర్

- తాడిపత్రిలోకి రాకుండా తనను అడ్డుకుంటున్నారన్న కేతిరెడ్డి
- పోలీసులను అడ్డుపెట్టుకుని జేసీ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపణ
- అభివృద్ధిలో పోటీ పడాలంటూ జేసీ ప్రభాకర్ రెడ్డికి సవాల్



పెన్ పవర్ డెస్క్:అనంతపురం జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. తాడిపత్రికి వెళ్లాలంటే వీసా ఏమైనా తీసుకోవాలా? అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని, తనను నియోజకవర్గంలోకి అడుగుపెట్టనీయకుండా చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనంతపురంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... పోలీసుల అండతోనే జేసీ ప్రభాకర్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని, అధికారులు ఆయన చేతిలో బందీలుగా మారారని ఆరోపించారు. తాను ఎక్కడికి వెళ్లినా పోలీసులు తనను అనుసరిస్తున్నారని, తనపై ఆంక్షలు విధించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రిలో వైసీపీ నేతలపై జేసీ వర్గీయులు దాడులు చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.
రాజకీయ కక్ష సాధింపులు మానుకుని, దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడాలని జేసీకి సవాల్ విసిరారు. తాడిపత్రిలో

వివరాలు 2లో..

## ఆయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని టీడీపీ, వైసీపీ, జనసేన, బీఆర్ఎస్ లను కోరుతున్నా

- ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- ఆయన ఎంపిక తెలుగు ప్రజలకు గర్వకారణమన్న వైఎస్ షర్మిల
- ఆయన ఏ పార్టీకి చెందినవారు కాదని, స్వతంత్ర నిపుణుడని వెల్లడి
- పార్టీలకతీతంగా సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలుగు పార్టీలకు పిలుపు
- చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్, కేసీఆర్‌కు ప్రత్యేక విజ్ఞప్తి
- తెలుగు బిడ్డకు దక్కిన గౌరవాన్ని నిలబెట్టాలని సూచన



పెన్ పవర్ డెస్క్:ఇండియా కూటమి తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగువాడైన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ప్రకటించిన నేపథ్యంలో, వైఎస్ షర్మిల తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీలకు ఒక కీలక విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ఆలోచించి, తెలుగు బిడ్డగా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. ఈ మేరకు టీడీపీ అధినేత చంద్రబాబు, వైసీపీ అధ్యక్షుడు జగన్, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సహకరించాలని మంగళవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని ఆమె అభివర్ణించారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి

వివరాలు 2లో..

# పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే

### నేను మార్గదర్శినే... 250 కుటుంబాల బాగోగులకు సమయం కేటాయిస్తా



- రాష్ట్రంలో పీ4 కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన ప్రభుత్వం
- పేదరికంపై ప్రజా భాగస్వామ్యంతో పోరాటమని స్పష్టం చేసిన సీఎం
- కుప్పంలో 250 పేద కుటుంబాలను వ్యక్తిగతంగా దత్తత తీసుకున్న చంద్రబాబు
- ప్రజల ఆరోగ్యం కోసం 'సంజీవని' పేరుతో సరికొత్త పథకం ప్రకటన
- సాయంతో పాటు పేద కుటుంబాలకు భరోసా ఇవ్వాలని మార్గదర్శులకు పిలుపు
- 13 లక్షలకు పైగా కుటుంబాలను దత్తత తీసుకున్న 1.41 లక్షల మంది మార్గదర్శులు



పెన్ పవర్ డెస్క్:"నేను కూడా ఒక మార్గదర్శినే. మాటలు చెప్పడమే కాదు, చేతల్లో చూపిస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో 250 పేద కుటుంబాల బాధ్యతను వ్యక్తిగతంగా తీసుకుంటున్నానని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా తాను ఎంత బిజీగా ఉన్నప్పటికీ, దత్తత తీసుకున్న ఆ కుటుంబాల బాగోగుల కోసం కచ్చితంగా సమయం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన 'పీ4' (ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన) కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "పేదలకు సేవ చేసినప్పుడు కలిగే సంతృప్తి మరెందులోనూ రాదు. సమాజం ఇచ్చిన సహకారంతో పైకి వచ్చిన వారు, తిరిగి సమాజానికి సేవ చేయాలి. మార్గదర్శులు కేవలం డబ్బులు ఇచ్చి చేతులు దులుపుకోకుండా, బంగారు కుటుంబాలకు అండగా నిలిచి భరోసా ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని తాము బలంగా నమ్ముతామని, కూటమి

వివరాలు 2లో..

## విష ప్రచారాలు ఆపాలి

### జగన్‌కు మంత్రి నారాయణ సూచన

- అమరావతి మునిగిపోతోందన్న విష ప్రచారాలను ఆపాలన్న నారాయణ
- కొండవీటి వాగుకు మట్టి అడ్డంగా వదిలేయడమే ప్రస్తుత పరిస్థితికి కాణమని వెల్లడి
- ఇలాగే చేస్తే ఉన్న 11 సీట్లు కూడా వైసీపీకి దక్కవని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని రాష్ట్ర మంత్రి నారాయణ హితవు పలికారు. అమరావతి మునిగిపోతోందంటూ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఆయన, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడవద్దని సూచించారు. కొండవీటి వాగు పరిసరాల్లో నీరు

వివరాలు 2లో..



## సింధు జలాల ఒప్పందం

### నెహ్రూపై మరోసారి విరుచుకుపడ్డ ప్రధాని మోదీ

- సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం అన్న ప్రధాని మోదీ
- దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని తీవ్ర విమర్శలు
- ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
- మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ
- గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్

పెన్ పవర్ డెస్క్:భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ

వివరాలు 2లో..



## చైనా సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి.. సంబంధాలు మెరుగుపడ్డాయి




- ఢిల్లీలో భేటీ అయిన భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు
- సరిహద్దుల్లో శాంతి నెలకొనడంపై ఇరు దేశాల హర్షం
- గత ఏడాది నుంచి సంబంధాలు మెరుగుపడ్డాయన్న అజిత్ దోవల్
- మోదీ-జిన్‌పింగ్ భేటీతో మార్గం సుగమమైందన్న చైనా మంత్రి వాంగ్ యీ
- త్వరలో చైనాలో జరగనున్న ఎస్‌సీఓ సదస్సుకు హాజరుకానున్న ప్రధాని మోదీ
- లడక్ ఘర్షణల అనంతరం సాధారణ స్థితికి చేరుకుంటున్న ద్వైపాక్షిక బంధం

పెన్ పవర్ డెస్క్:భారత్, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశగా పయనిస్తున్నాయి. గత సంవత్సరం అక్టోబర్‌లో సరిహద్దుల్లో సైనిక ప్రతిష్టంభన ముగిసిన నాటి నుంచి ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొందని, దీనివల్ల రెండు దేశాలూ ప్రయోజనం పొందాయని జాతీయ భద్రతా

వివరాలు 2లో..

## మిమ్మల్ని ప్రాణంగా భావించే ఈ విజయ్ గురించి మీకు బాగా తెలుసు

- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుపై విజయ్ పూర్తి విశ్వాసం
- మన పార్టీదే అధికారమని కీలక ప్రకటన
- 1967, 1977 ఫలితాలు పునరావృతం అవుతాయని ధీమా



పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ అధినేత, ప్రముఖ నటుడు విజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఈరోజు ఒక ప్రకటన విడుదల చేశారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేస్తుందని, ప్రజలతో మమేకమైన పార్టీగా నిరూపించుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. 1967, 1977 సంవత్సరాల్లో వచ్చిన చరిత్రాత్మక ఎన్నికల ఫలితాలను 2026లో మళ్లీ చూడబోతున్నామని విజయ్ జోస్యం చెప్పారు. అపారమైన ప్రజాశక్తితో ఈ కలను తాము నిజం

వివరాలు 2లో..

## వివేకా హత్య కేసులో అవినాశ్ రెడ్డే ప్రధాన సూత్రధారి

### సుప్రీంకోర్టులో సునీత న్యాయవాది వాదనలు

- అవినాశ్ బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ
- సుప్రీంకోర్టులో వాడివేడి వాదనలు
- డాక్టర్ సునీత, ఆమె భర్త, సీబీఐ మాజీ అధికారిపై నమోదైన కేసులు కొట్టివేత
- సాక్ష్యాల ధ్వంసం రుజువైందని, నిందితులకు మరణశిక్ష పడొచ్చని కోర్టుకు తెలిపిన సీబీఐ



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో భాగంగా సుప్రీంకోర్టులో సంచలన పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ హత్య వెనుక కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డే 'మాస్టర్ మైండ్' అని వివేకా

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ ఇప్పటికీ.. ఎప్పటికీ మిత్రుడే.. అదే కారణం

వైసీపీ అధినేత వైఎస్ జగన్ బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోకపోయినా పరోక్షంగా తన సంబంధాలను కొనసాగిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెడుతున్న ప్రతి బిల్లుకు వైసీపీ ఆమోదిస్తుంది. అలాగే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ మద్దతు ఇస్తూ వస్తుంది. అధికారంలో లేనప్పుడు, ఉన్నప్పుడు కూడా జగన్ బీజేపీతో సఖ్యతగానే ఉంటూ వస్తున్నారు. బీజేపీ కేంద్ర నాయకత్వానికి కూడా జగన్ పట్ల సానుకూల వైఖరి ఉందంటారు. మరొకవైపు కాంగ్రెస్ కు శత్రువు కావడంతో సహజంగానే తనకు మిత్రుడిగా జగన్ ను బీజేపీ భావిస్తుంది. అందుకే జగన్ పై నమోదయిన అనేక కేసులు నేటికీ ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని తెలుగుదేశం పార్టీ నేతలు కూడా బహిరంగంగానే ఆరోపిస్తారు.

**ఎన్నిక జరిగితే...**

తాజాగా మరోసారి ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి. ఇండి కూటమి ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. ఈ నెల 21వ తేదీన నామినేషన్లకు తుది గడువు కావడంతో ఇండి కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపాలని ప్రయత్నిస్తుంది. అయితే వైసీపీకి రాజ్యసభలో ఏడుగురు, లోక్ సభలో నలుగురు సభ్యుల బలం ఉంది. మొత్తం పదకొండు మంది సభ్యులు ఉండటంతో జగన్ సహజంగానే ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. ఇప్పటికే కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేసి జగన్ తో మాట్లాడారు. తమకు మద్దతివ్వాలని అభ్యర్థించారు. తాను పార్టీ నేతలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెబుతానని జగన్ చెప్పినప్పటికీ నిర్ణయం బీజేపీ వైపు ఉంటుందన్నది అందరికీ తెలిసిందే.

**రాహుల్ పై విమర్శలు**

జగన్ ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా విమర్శలు చేశారు. చంద్రబాబు, రాహుల్ గాంధీ హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారంటూ ఆరోపించారు. అలాగే ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మాణికం ఠాగూర్ జగన్ పై చేసిన విమర్శలతో పాటు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా జగన్ కు శత్రువుగా మారడంతో ఆ పార్టీ పక్షాన నిలబడే అవకాశం ఎంత మాత్రం ఉండదు. అందుకే అందులోనూ ఎన్డీఏకు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో గెలవగల బలం కూడా ఉంది. ఈ నేపథ్యంలో జగన్ బీజేపీని కాదని ఇండి కూటమి వైపు నిలబడే ఛాన్స్ లేదన్నది ఓపెన్ సీక్రెట్. కాకుంటే పార్టీ నేతల అభిప్రాయం తీసుకుని ప్రకటిస్తామని చెప్పడం మాత్రం కేవలం నామమాత్రమేనని అందరికీ తెలిసిందే.

**పదేళ్లకు ముందే...**

2014కు ముందు పార్టీ పెట్టిన తర్వాత బీజేపీ నాయకత్వం నేరుగా జగన్ తో పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నించిందన్న ప్రచారం అప్పట్లో బాగానే జరిగింది. అయితే జగన్ ఆ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించారు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి వైసీపీ పార్టీ పెట్టడంతో పాటు తనను పదహారు నెలల పాటు జైలులో ఉంచారన్న కసి ఆయనలో ఇప్పటికీ ఉంది. అందుకే జగన్ నిర్ణయం బీజేపీకే అనుకూలంగా ఉండనుంది. ఏపీ రాజకీయాలను పరిశీలించిన వారికి ఎవరికైనాజగన్ బీజేపీకి మిత్రుడేనని చెబుతారు. రాజకీయ పరిణామాలు ఎలా ఉన్నప్పటికీ జగన్ మాత్రం కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉండే అవకాశమయితే అసాధ్యమన్నది వాస్తవం. అందువల్ల బీజేపీకి జగన్ ఇప్పుడే కాదు.. ఎప్పటికీ మిత్రుడేనని ఖచ్చితంగా చెప్పాలి.

# విపక్షాల ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు తేజం!

ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాల ఇండియా కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. ఎవరూ ఊహించని విధంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణకు చెందిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును ఈరోజు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలన్న అధికార పక్షం ప్రయత్నాలకు ప్రతిపక్షాలు గండికొట్టినట్టయింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయవ్యవస్థలో విశేషమైన అనుభవం ఉంది. ఆయన 2007 నుంచి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. న్యాయ వ్యవస్థలో ఉన్నత స్థాయిలో పనిచేసిన తెలుగు వ్యక్తిని ప్రతిపక్షాలు తమ అభ్యర్థిగా ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే అధికార ఎన్డీయే కూటమి తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి బదులుగా ఇండియా కూటమి సైతం దక్షిణాది నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించుకుంది.

ఈ క్రమంలో అనూహ్యంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. దీంతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరు ఇద్దరు దక్షిణాది నేతల మధ్య ఆసక్తికరంగా మారింది. ఈ ఎంపిక ద్వారా ప్రతిపక్షాలు కేవలం పోటీ ఇవ్వడమే కాకుండా, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖుడిని బరిలోకి దించి వ్యూహాత్మకంగా వ్యవహరించాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం పేదల కోసమే ఉంటుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1,41,977 మంది మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి 13,40,697 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారని ప్రభుత్వం వెల్లడించింది.

**ప్రజారోగ్య పరిరక్షణకు 'సంజీవని'**

ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించి ముఖ్యమంత్రి ఒక కీలక ప్రకటన చేశారు. ప్రపంచ ప్రఖ్యాత 'బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్' సహకారంతో రాష్ట్రంలో 'సంజీవని' పేరుతో ఒక బృహత్తర ఆరోగ్య పథకాన్ని తీసుకురానున్నట్లు వెల్లడించారు. "ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రభుత్వ ప్రాధాన్యత. ఇప్పటికే కుప్పంలో గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లాకు, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట**

ఈ నెలలో ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించామని, పెన్షన్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేశామని సీఎం గుర్తుచేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లని, విజన్ 2047 లక్ష్యంగా

రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు, ఎన్నార్టీ చైర్మన్ వేమూరి రవికుమార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సౌదీ అరేబియాలో ఉన్న ఎన్నారైలు కూడా జూమ్ ద్వారా పాల్గొని పలు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చారు.

# కోటాలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజీ తరువాయి

ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టానున్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం (ఆగస్ట్ 19) డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్?లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. కోట-బుండి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు.

భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

# ఆయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని టీడీపీ, వైసీపీ, జనసేన, బీఆర్ఎస్ లను కోరుతున్నా

- మొదటి పేజీ తరువాయి

ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి కాదని, ఆయన ఒక స్వతంత్ర నిపుణుడని షర్మిల స్పష్టం చేశారు. "ఆయన కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కాదు. ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు న్యాయ రంగంలో విశేష అనుభవం ఉంది. ఆయన ఎంపికను రాజకీయ కోణంలో చూడవద్దు" అని ఆమె అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే జస్టిస్ సుదర్శన్ రెడ్డి వంటి నిష్పక్షపాత న్యాయ నిపుణులు ఉన్నత పదవుల్లో ఉండటం అవసరమని ఇండియా కూటమి భావిస్తోందని ఆమె పేర్కొన్నారు. పార్టీల మధ్య ఉన్న రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, తెలుగు వ్యక్తికి దక్కిన ఈ గౌరవాన్ని నిలబెట్టేందుకు అందరూ కలిసి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తెలుగువారి ఐక్యతను చాటాలని షర్మిల సూచించారు.

# వివేకా హత్య కేసులో అవినాశ్ రెడ్డే ప్రధాన సూత్రధారి

- మొదటి పేజీ తరువాయి

కుమార్తె డాక్టర్ సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా ధర్మాసనం ముందు తీవ్ర ఆరోపణలు చేశారు. అవినాశ్ రెడ్డి సహా ఇతర నిందితుల బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వాడివేడి వాదనలు జరిగాయి. విచారణ సందర్భంగా సిద్ధార్థ్ లూత్రా వాదనలు వినిపిస్తూ.. నిందితులు సాక్షులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నారని, సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కుట్రలో భాగంగానే డాక్టర్ సునీత, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డి, సీబీఐ మాజీ ఎస్పీ రామ్ సింగ్‌లపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని, అప్పుడే అసలు సూత్రధారులు, పాత్రధారులు బయటకు వస్తారని ఆయన వాదించారు. మరోవైపు, సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో సాక్ష్యాల ధ్వంసం జరిగిందని దర్యాప్తులో స్పష్టంగా నిరూపితమైందని తెలిపారు. మొదట గుండెపోటు అని, ఆ తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేసి హత్యను కప్పిపుచ్చేందుకు అన్ని విధాలా ప్రయత్నించారని వివరించారు. ఈ నేరం తీవ్రతను బట్టి నిందితులకు మరణశిక్ష విధించే అవకాశం కూ డా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం తరఫు న్యాయవాది అహ్మదీ వాదిస్తూ.. నిందితుడు శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి, మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లి అప్రూవర్‌గా మారిన దస్తగిరిని బెదిరించారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కోర్టుకు తెలిపారు. అన్ని వర్గాల వాదనలు విన్న ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ డాక్టర్ సునీత, ఆమె భర్త, రామ్ సింగ్‌పై పులివెందుల పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసింది. అనంతరం, ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా, నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించాలా అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని సీబీఐని ఆదేశించింది. ఎంతమంది నిందితుల బెయిల్ రద్దు చేయాలో కూడా తెలియజేయాలని సూచించింది. తదుపరి విచారణను వచ్చే నెల 9వ తేదీకి వాయిదా వేసింది.

# సింధు జలాల ఒప్పందం

- మొదటి పేజీ తరువాయి

చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

**నెహ్రూను నిందించడం అలవాటుగా మారింది: ప్రియాంక**

ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే పదేపదే నెహ్రూను నిందిస్తోందని ఆమె విమర్శించారు. "గతాన్ని పదేపదే తవ్వడం మానేసి, వర్తమానంలో జరుగుతున్న విషయాలపై సమాధానం చెప్పాలి. ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రజలకు జవాబుదారీగా ఉండాలి" అని పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రియాంక డిమాండ్ చేశారు.

# మిమ్మల్ని ప్రాణంగా భావించే ఈ విజయ్ గురించి మీకు బాగా తెలుసు

- మొదటి పేజీ తరువాయి

చేయబోతున్నామని పేర్కొన్నారు. "తమిళ ప్రజలను ప్రాణానికి ప్రాణంగా భావించే ఈ విజయ్ గురించి మీకు బాగా తెలుసు. మన లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇక కొన్ని నెలల సమయం మాత్రమే ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ విజయం కోసం అభిమానులు, యువత, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే ఏకైక ధ్యేయంగా మనస్సాక్షి ఉన్న ప్రజాపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారమే లక్ష్యంగా ముందుకు సాగి, తమిళ గడ్డపై సరికొత్త ఫలితాన్ని కచ్చితంగా చూపిస్తామని అన్నారు. ఎన్నికలు అనే రాజకీయ యుద్ధంలో గెలుస్తామని, అంతా మంచే జరుగుతుందని, విజయం తథ్యమని విజయ్ తన ప్రకటనలో పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# తాడిపత్రికి వీసా కావాలా?.. ప్రజలు అడ్డుకుంటే నా ఇల్లు రాసిస్తా

- మొదటి పేజీ తరువాయి

జరుగుతున్న అరాచకాలపై సిట్ తో విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విచారణ జరిగితే తాడిపత్రిలో ఎవరు దౌర్జన్యాలు చేస్తున్నారో, ఎవరు అరాచకాలు సృష్టిస్తున్నారో తేలిపోతుందని స్పష్టం చేశారు. తాడిపత్రి ప్రజలు తనను వ్యతిరేకించడం లేదని, గత ఎన్నికల్లో తనకు 80 వేల ఓట్లు వచ్చాయని కేతిరెడ్డి గుర్తుచేశారు. ప్రజలు కనుక తనను నిజంగా అడ్డుకుంటే, తన ఇల్లు రాసిస్తానని, కానీ పోలీసుల సాయంతో టీడీపీ నేతలే ఈ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. జేసీ వర్గీయులు ప్రజల నుంచి అక్రమ వసూళ్లు మానుకోవాలని హితవు పలికారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ తనను తాడిపత్రిలోకి అనుమతించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# చైనా సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి.. సంబంధాలు మెరుగుపడ్డాయి

- మొదటి పేజీ తరువాయి

సలహాదారు అజిత్ దోవల్ పేర్కొన్నారు. సరిహద్దు వివాదంపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో ఆయన మంగళవారం ప్రత్యేక ప్రతినిధుల స్థాయిలో 24వ విడత చర్చలు జరిపారు. ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటనకు కొన్ని రోజుల ముందు ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. చైనాలోని టియాన్జిన్‌లో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (%ాజూ%) శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారని దోవల్ ఈ సందర్భంగా ధృవీకరించారు. ఈ నేపథ్యంలో ఈ చర్చలు చాలా కీలకమైనవని ఆయన పేర్కొన్నారు. గత తొమ్మిది నెలలుగా భారత్-చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయని అజిత్ దోవల్ తెలిపారు. "సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి. శాంతి, సామరస్యం నెలకొన్నాయి. మన ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడ్డాయి. గత ఏడాది అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ భేటీ తర్వాత ఈ కొత్త వాతావరణం ఏర్పడింది. అప్పటి నుంచి ఇరు దేశాలు ఎంతో లబ్ధి పొందాయి" అని దోవల్ వివరించారు.

చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ఇరు దేశాల సంబంధాల్లో ఎదురైన ఆటుపోట్లు ఎవరికీ మంచివి కావని అన్నారు. గత ఏడాది మోదీ, జిన్‌పింగ్ భేటీ ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి సరైన దిశానిర్దేశం చేసిందని, సరిహద్దు సమస్య పరిష్కారానికి ఊతమిచ్చిందని తెలిపారు. "సరిహద్దుల్లో ఇప్పుడు నెలకొన్న స్థిరత్వం మాకు సంతోషాన్ని కలిగిస్తోంది. ప్రధాని మోదీ మా ఆహ్వానం మేరకు ఎస్‌సీఓ సదస్సు కోసం చైనాకు రానుండటాన్ని మేం ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. 2020 ఏప్రిల్-మే నెలల్లో లడక్‌లోని వాస్తవాధీన రేఖ వద్ద మొదలైన సైనిక ప్రతిష్టంభన, ఆ తర్వాత గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల కారణంగా ఇరు దేశాల సంబంధాలు ఆరు దశాబ్దాల కనిష్ఠ స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే. 2024 అక్టోబర్ 21న ప్రతిష్టంభనకు తెరపడటంతో, ఆ తర్వాత రెండు రోజులకే మోదీ-జిన్‌పింగ్ కజాన్‌లో సమావేశమై సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావాలని నిర్ణయించారు. తాజా చర్చల్లో సరిహద్దుల్లో నమ్మకాన్ని పెంచే చర్యలపై కూడా దృష్టి సారించినట్లు సమాచారం. ఈ పర్యటన ముగింపులో వాంగ్ యీ ప్రధాని మోదీతోనూ సమావేశం కానున్నారు.

# విష ప్రచారాలు ఆపాలి

- మొదటి పేజీ తరువాయి

నిలిచిపోయిన నీరుకొండ ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి, సమస్యకు గల కారణాలను మీడియాకు వివరించారు. పశ్చిమ బైపాస్ రహదారిపై వంతెన నిర్మాణ సమయంలో తొలగించిన మట్టిని వాగు ప్రవాహానికి అడ్డంగా వదిలేయడమే ప్రస్తుత పరిస్థితికి కారణమని మంత్రి స్పష్టం చేశారు. "నిర్మాణ పనులు జరిగేటప్పుడు వర్షం పడితే గుంతల్లోకి నీళ్లు చేరడం సహజం. అంతమాత్రానికే ఐకానిక్ భవనాలు మునిగిపోయాయని ప్రచారం చేయడం సరికాదు" అని అన్నారు. కేవలం రెండు గ్రామాల పరిధిలోని పొలాల్లోకి మాత్రమే నీరు చేరిందని, మిగిలిన గ్రామాల్లో వర్షం పడిన కొద్ది గంటల్లోనే నీరు వెళ్లిపోయిందని తెలిపారు. కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకంగా ఉన్న మట్టిని తక్షణమే తొలగించాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. వైసీపీ నేతలు ఇలాగే విష ప్రచారాలు కొనసాగిస్తే, వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు గెలిచిన 11 స్థానాలు కూడా దక్కవని నారాయణ హెచ్చరించారు. "రాజధాని మునిగిపోతుందని ఆరోపించే వారు ఇక్కడికి వచ్చి వాస్తవ పరిస్థితిని చూడాలి. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించరు" అని ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 19 :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం, కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పాలుకూరి వెంకటేశంకి రూ.2 లక్షల 79 వేల 346లు చెక్కును పంపిణీ చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి అప్పారావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# మంత్రిపాలెం రెవెన్యూ పరిధిలో ప్లాన్ వద్దు ప్యాకేజీయే ముద్దు .







- టౌన్ ప్లానింగ్ సెక్రటరీ సపరేటు.
- పుట్టగొడుగుల్లా అనాధికార నిర్మాణాలు
- భారీగా టౌన్ ప్లానింగ్ ఆదాయానికి గండి.

**పరవాడ (పెన్ పవర్) ఆగస్టు 19:** మండలం జివిఎంసి పరిధి 85 వ వార్డు మంత్రి పాలెం రెవిన్యూ అనధికార నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. గతంలో ఈ గ్రామం జీవీఎంసీ లో విలీనం కాకముందు గ్రామీణ నిరు పేదలకు గృహాలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ కాలనీని వికలాంగుల కాలనీ గా పిలుస్తారు. అయితే ప్రభుత్వం ఇటీవల ఈ ప్రాంతం లో ట్రై జంక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది .దీంతో అక్రమార్కులు కళ్ళు ఖాళీ స్థలాలపై పడింది. కొంతమంది తమకు గతంలో ఇచ్చిన పట్టా స్థలాల్లో ఇల్లు నిర్మించు కున్నా అదే పట్టా స్థలాల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో నిబంధనకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా తిరిగి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు . కానీ ఒక పటాస్ తలలో ఒక ఇంటిని మాత్రం నిర్మాణం చేయాలి అలా కాకుండా ఖాళీ స్థలం ఉంది కదా అని చెప్పి మరో ఇల్లు నిర్మించటం చట్టరీత్యా నేరం. ఒకవేళ నిర్మాణాలు చేయాలనుకుంటే జీవీఎంసీ అనుమతులు తప్పనిసరి. కానీ జివిఎంసి సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో జోన్ 6 లో ఉన్న 85 వ వార్డులో ఇష్టానుసారంగా ఎవరు పడితే వాళ్ళు ఎక్కడపడితే అక్కడ ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారు. దీంతో జీవీఎంసీ కి ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం ఉంది. మంత్రి పాలెం గ్రామంలో రామాలయం వీధిలో ఒక భారీ భవనం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. అదేవిధంగా వాటర్ ప్లాంట్ సమీపంలోనూ, గ్రామానికి ఎంట్రన్స్ లోను పదుల సంఖ్యలో అనుముతులు లేని నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. నియంత్రించాల్సిన టౌన్ ప్లానింగ్ సెక్రటరీ ప్యాకేజీఏ ముద్దు అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇటీవల కొత్తగా నియమితులైన టౌన్ ప్లానింగ్ సెక్రటరీ తన రూటే సపరేటు అన్న రీతిలో ప్లానింగ్ కన్నా కరెన్సీ కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు తీసుకోని ఇళ్ల నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ ఆదాయానికి గండి పడకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే అని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికే అనుమతులు లేని నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి ప్రజా సంఘాలు సిద్ధమయ్యాయి.



## ఫోటోగ్రఫీని వృత్తి సమాజాన్ని ఆవిష్కరించే కళగా ఉపయోగించాలి



శ్రీ ముత్యాలమ్మ ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 19:** చింతపల్లి మండలంలోని శ్రీ ముత్యాలమ్మ ఫోటోగ్రఫీ యూనియన్ ఆధ్వర్యంలో మంగళ వారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని

యువత ఫోటోగ్రఫీని కేవలం వృత్తి గానే కాకుండా సమాజాన్ని ఆవిష్కరించే కళగా ఉపయోగించాలని శ్రీ ముత్యాలమ్మ ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు అల్లంకి శ్రీనివాసరావు అన్నారు. ఫోటోగ్రాఫర్లు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు, కెమెరా రూపకర్త లూయిస్ డాగెరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, పాలు, బ్రెడ్లను అందజేశారు. ఈ సందర్భంగా చింతపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన యూనియన్ సమావేశంలో అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ, 1839లో ఫ్రాన్స్ ప్రభుత్వం ఆగస్టు 19న డాగేరియోటైప్ ప్రక్రియను ప్రపంచానికి ఉచితంగా ప్రకటించిందనీ, దీనివల్ల ఫోటోగ్రఫీ ఓ శాస్త్రంగా, కళగా ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిందన్నారు. డాగేరియోటైప్ ప్రక్రియను అభివృద్ధి చేసిన ఫ్రెంచ్ శాస్త్రవేత్త లూయిస్ డాగెరే స్మృతికి నివాళిగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని వివరించారు. నేటి సాంకేతిక యుగంలో ఫోటోగ్రఫీని వృత్తిగా ఎంచుకునేందుకు ఔత్సాహికులు అనేకమంది ఉన్నప్పటికీ అవకాశాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. నేడు మొబైల్ ఫోన్ల రాకతో ఫోటోగ్రఫీ అనేది ప్రతి ఒక్కరి అభిరుచిగా మారిందని, కానీ దాన్నే వృత్తిగా ఎంచుకున్న వారికి మాత్రం అవకాశాలు అడుగంటాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ఫోటోగ్రాఫర్లు వృత్తిపరంగా కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. ఫోటోగ్రఫీ అనేది కేవలం చిత్రాలను తీయడం మాత్రమే కాదనీ, అది కథలను చెప్పే శక్తివంతమైన మాధ్యమమని, ఇది జ్ఞాపకాలను పదిలపరుస్తుందని, చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తుందనీ సంస్కృతులను తరతరాలకు అందిస్తుందని తెలిపారు. అనంతరం, మండలంలోని ప్రముఖ ఫోటోగ్రాఫర్లకు, యువ ప్రతిభావంతులకూ సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు ఉపాధ్యక్షుడు పూజారి లీలా ప్రసాద్, కార్యదర్శి గబులంగి రవి ప్రసాద్, కోశాధికారి గొర్లె నగేష్, కార్యవర్గ సభ్యులు, చింతపల్లి, జి కే వీది మండలాల ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## మూడు లక్షల గృహాల పూర్తి చేయుట లక్ష్యం

పురోగతిపై డిస్ట్రిక్ట్ హెడ్ హౌసింగ్ మరియు జిల్లాలో





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, ఆగస్టు 19** :మంగళవారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ గృహ నిర్మాణ శాఖ కార్యక్రమాల పురోగతిపై డిస్ట్రిక్ట్ హెడ్ హౌసింగ్ మరియు జిల్లాలో గల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మూడు లక్షల గృహాల పూర్తి చేయుట లక్ష్యం లో అనకాపల్లి జిల్లా ఇంకను 4328 ఇళ్లను పూర్తి చేయవలసి ఉందని వాటిని త్వరితగతిన పూర్తి చేయమని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన అదనపు ఆర్థిక సహాయం ఉపయోగించి గృహ నిర్మాణ శాఖ లబ్ధిదారులు గృహాల నిర్మాణం చేయవలసి ఉందన్నారు. అదనపు ఆర్థిక సహాయం పొంది ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయని వారి నుండి సదరు మొత్తాలను వసూలు చేయమని ఆదేశా లు జారీ చేసియున్నారు. ఈ విషయంలో జిల్లా స్థాయిలో వివిధ సెక్రటేరియట్లలో గల ఇంజనీరిం గ్ అసిస్టెంట్లు/వార్డ్ ఏమినిటీ సెక్రటరీలతో రోజు వారి సమీక్షలు నిర్వహించి పురోగతిని సాధించ వలసిందిగా ఆదేశించారు.

ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ హెడ్ హౌసింగ్ వై.శ్రీనివాసరావు ,జిల్లాలో గల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహణపై దిశానిర్దేశం






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 19** :జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆగస్టు 30వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన సన్నాహకాలపై మంగళవారం సాయంత్రం విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో పార్టీ రాజ కీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు సమావేశం ఏర్పాటు చేశారు. నియోజక వర్గాల ఇంచార్జిలు, సమన్వయకర్తలు, జీవీఎం సీ కార్పొరేటర్లు, వీర మహిళ ప్రాంతీయ కో ఆర్డినేటర్లు, విశాఖ నగర డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.మనోహర్, శాసనమం డలి విప్ పిడుగు హరిప్రసాద్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహణపై దిశానిర్దే శం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ యాదవ్,పంచకర్ల రమేష్ బాబు సుంద రపు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద జడమూరు జిపి స్కూల్ దయనీయ స్థితి - పిల్లల ప్రాణాలకు ప్రమాదం










**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 19:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని పెద్ద జడమూరు గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (జిపి స్కూల్) తీవ్రంగా దెబ్బతిన్న ఆందోళనకరంగా ఉంది.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు స్కూల్ భవనం పై స్లాబ్ నుంచి సీలింగ్ పెచ్చులు ఊడి పడుతున్నాయని, తడిచిపోయిన గదులలో నుండి నీరు లీక్ అవుతుండడంతో పిల్లలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై టీడీపి గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు మరియు స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ మామిడి చంటిబాబు మాట్లాడుతూ %-% "గదుల గచ్చులు పగిలిపోయి గుంతలు ఏర్పడ్డాయి. పిల్లలు కూర్చునే పరిస్థితి లేదు. తలుపులు, కిటికీలు కూడా పాడైపోవడంతో భద్రతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పెచ్చులు ఊడి పిల్లలపై పడే ప్రమాదం కూడా ఉంది," అని పేర్కొన్నారు.ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ ఊలం బంగారయ్య, గ్రామ పెద్దలు సడ్డ బొజ్జిపాడల్, మామిడి పెంటన్నదొర, మామిడి జోగిరాజు, వంతల ఆనంద్, రసంగి సత్యనారాయణ తదితరులు ఉన్నారు. వారు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పాఠశాల భవనానికి మరమ్మత్తులు చేపట్టి విద్యార్థుల భద్రతను కాపాడాలని డిమాండ్ చేశారు.

# గండెంపల్లి గ్రామాన్ని సందర్శించిన జనసేన నేతలు

## పాఠశాల భవన నిర్మాణం కోసం హామీ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు19:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని సంకడా పంచాయతీకి చెందిన గండెంపల్లి గ్రామాన్ని మంగళవారం జనసేన నాయకులు సందర్శించారు. ఈ పర్యటనలో పంచాయతీ జనసేన అధ్యక్షుడు ఊలం ఈశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు దుచ్చారి కోటి బాబు, ప్రధాన కార్యదర్శి జర్త బాబురావు, కార్యదర్శి సాగిన రాజు పడాల్, సోషల్ మీడియా ప్రతినిధి వంతాల రాజబాబు, కోశాధికారి దేశగిరి వీరన్న పడాల్ తదితరులు పాల్గొన్నారు.వారి వెంట టిడిపి నాయకుడు మొట్టడం రమేష్ కూడా ఉన్నారు.నాయకులు గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిన విషయం వెల్లడించారు. ప్రస్తుతం విద్యార్థులు రేకుల షెడ్డులో చదువుకోవాల్సి వస్తోంది అని కృష్ణ కాంత్, నరేష్, సుమన్, సురేష్ తదితరులు విచారం వ్యక్తం చేశారు. తక్షణమే కొత్త భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి మరియు జనసేన ఇంచార్జ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని జనసేన నాయకులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కరాటే మాస్టర్ కొర్రా లంబన్న(అజయ్)కు సన్మానం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 19:**చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహించిన "జాతీయ సెమినార్ ప్రారంభోత్సవ సభ"లో చింతపల్లి, గూడెం కొత్తవీధి ప్రాంతానికి చెందిన ఇంటర్నేషనల్ స్టూడెంట్ కోఫోకన్, సీనియర్ కరాటే చీఫ్ ఇంస్ట్రక్టర్ కొర్రా లంబన్న (అజయ్)కు సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. విజయ భారతి, హై కోర్టు అడ్వకేట్ వి. బాబుజ్జీ, సుప్రీం కోర్టు న్యాయవాది (హైదరాబాద్), ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్. బోడయ్య పడాల్, అల్లూరి జిల్లా కరాటే మాస్టర్ బాకూరు పాండురాజు (ప్రెసిడెంట్ %డ% ఎగ్జామినర్ రిఫ్రీ) తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కరాటే రంగంలో కొర్రా లంబన్న చేసిన విశేష కృషిని వారు ప్రశంసించారు. ఆయన శిక్షణ పద్ధతులు, శిష్యుల పట్ల ఆయన దార్శనికత, అందించిన సేవలు ప్రశంసలకు పాత్రమయ్యాయి.సన్మాన కార్యక్రమంలో ఆయనకు జ్ఞాపిక,అందజేసి ఘనంగా అభినందించారు. ఈ వేడుకకు ఆయన శిష్యులు,కరాటే ప్రియులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లంబన్న మాట్లాడుతూ "నా శిష్యులు, అభిమానులు, మరియు కరాటే విద్యార్థుల ప్రేమకి నిత్యం కృతజ్ఞుడిని. కరాటే అభివృద్ధికి నేను నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు.

# చట్రాపల్లి,తోకరాయి గ్రామాలను సందర్శించిన తహసిల్దార్





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు చట్రాపల్లి మరియు తోకరాయి గ్రామాలలో పర్యటించారు. గత సంవత్సరం వర్షాల కారణంగా కొండచరియాలు విరుగుపడి ఆస్తి ప్రాణనష్టం ఈ గ్రామాలలో సంభవించింది. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా తహసిల్దార్ ఈ గ్రామలను సందర్శించి వారిని అప్రమత్తం చేసి వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామస్తుల నుండి అర్జీలు స్వీకరించారు. గ్రామాలలో పర్యటించి పరిశీలించిన నివేదికను జిల్లా కలెక్టర్కు సమర్పిస్తున్నట్లు తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలికొండ సర్పంచు బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం "ఈ కేవైసీ" పూర్తి చేయండి!



**గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం**

**ఎంపీడీవో ఉమామహేశ్వరరావు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల అమలుపై గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గూడెం కొత్త వీధి మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు తెలిపారు. మండలంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడానికి తమ వంతు కృషి చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వర కోరారు. మండలంలోని మంజూరైన ఐహెచ్ఎల్ గ్రౌండింగ్,స్కూల్ సేఫ్టీ ఆడిట్,పి4 సర్వే,స్పెషల్ ఆధార్ క్యాంపులు,తల్లికి వందనం ఈ కేవైసీ వంటి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని ఆయన కార్యదర్శులను కోరారు. పథకాల అమలులో కార్యదర్శులు ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఆయన కోరారు.

# 54 లక్షల విలువైన గంజాయి పట్టివేత






**-ముగ్గురు అరెస్ట్, నలుగురు పరారీ**

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 19)** :గొలుగొండ మండలం కొమ్మిర వద్ద నర్సీపట్నం రూరల్ పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. ఈ ఆపరేషన్లో రూ.54 లక్షల విలువ చేసే 216 కేజీల గంజాయి, ఒక కారు, రెండు మోటార్ సైకిళ్లు, 3 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ కేసులో ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నట్లు నర్సీపట్నం డి.ఎస్.పి. పి. శ్రీనివాసరావు తెలిపారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహించిన డి.ఎస్.పి. శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. ముందస్తు సమాచారం ఆధారంగా సీఐ రేవతమ్మ, ఎస్సైలు రామారావు, రాజారావు తదితరులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి మాటువేసి, గంజాయి తరలిస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా 24 కేజీల చొప్పున తొమ్మిది బస్తాలలో మొత్తం 216 కేజీల గంజాయి దొరికిందని చెప్పారు. అరెస్టయిన ముద్దాయిలు విచారణలో గంజాయిని ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో కేజీ 5 వేల రూపాయలకు కొనుగోలు చేసి, గిరిజనుల సహాయంతో మూడు రోజులు పాటు కాలినడకన భుజాన మోసుకుంటూ రోలుగుంట మండలం బుచ్చంపేటకు తీసుకువచ్చినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. అక్కడ నిల్వ చేసిన గంజాయిని కారులో తమిళనాడుకు తరలించే సమయంలో పట్టుకున్నామని డి.ఎస్.పి. వెల్లడించారు. పట్టుబడ్డ వారిలో తమిళనాడుకు చెందిన తరుణ్కుమార్, చింతపల్లికి చెందిన గడుగు కొండబాబు, చిత్తూరు జిల్లాకు చెందిన దినేష్ ఉన్నారని, వీరిని కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఇంకా మరో నలుగురు పరారీలో ఉన్నారని, త్వరలో వారిని కూడా అరెస్ట్ చేస్తామని డి.ఎస్.పి. స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్లో చురుకుగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని అభినందించిన డి.ఎస్.పి. శ్రీనివాసరావు, గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని హెచ్చరించారు.

# రైతులకు వరి లో శ్రీవారి నాటు పద్ధతి మేలు.





● నవధాన్యాల పంటలను నేలలో కలియదున్ని శ్రీవరి పద్ధతిలో నాట్లు వేసుకోవడం ద్వారా రైతులకు ప్రయోజనం.

● జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. ప్రహరాజ్.

గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 19.పెన్ పవర్.మండలం లోని దుడ్డుకల్లు పంచాయితీ పరిధిలోని బుడ్డంఖర్ల గ్రామంలో జీవ రైతు పేకాపు మురళి క్షేత్రంలో నవధాన్యాలు సాగు చేసిన నేలలో వరుసలలో వరి నాట్లు వేసే కార్యక్రమంలో జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్,ఎస్ ప్రహరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ 15 నుంచి 20 రకాల విత్తనాల మిశ్రమాన్ని రుతుపవనాలు రావడానికి ముందే జల్లుకుని 45 రోజులు తరువాత భూమిలో కలిగి దున్నడం వలన ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు సమృద్ధిగా అందుతాయని దీని వలన ఏ విధమైన అనవసరపు ఖర్చులు లేకుండా అధిక దిగుబడులు సాధించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో పెట్టుబడులు పెరిగి,దిగుబడులు తగ్గిపోతున్న తరుణంలో నూతన సాంకేతిక పద్ధతులు ప్రకృతి వ్యవసాయంలో జోడించడం వలన ఖర్చులు తగ్గి,దిగుబడులు పెరుగుతాయని,మానవాళి మనుగడకు,సకల జీవరాసుల సౌఖ్యంగా జీవించడానికి ఏ విధమైన రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడకుండా సహజ సిద్ధమైన వనరులను ఉపయోగించుకోవడం వలన అధిక ప్రయోజనం కలుగుతుందన్నారు.శ్రీవరి లేదా వరుసల్లో వరి నాట్లు వేసుకోవడం వలన పిలకలు ఎక్కువగా వచ్చి దుబ్బు ఏపుగా పెరిగి అధిక దిగుబడి వస్తుందని తెలిపారు.రైతులందరూ శ్రీ విధానం పాటించడం ద్వారా అధిక దిగుబడితో పాటు ఆదాయం పొందాలని సూచించారు.మండల పరిధిలోని 27 గ్రామాలలో 563 మంది రైతులతో జీవ కార్యక్రమాలు నాబార్డ్ ఆర్థిక సహకారంతో జట్టు సంస్థ పర్యవేక్షణలో వ్యవసాయ మరియు వాటి అనుబంధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని,రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు సహకరిస్తున్నామని ఆయన తెలిపారు.ఇందుకోసం కార్యకర్తలు,రైతులు సహకారంతో తమ యొక్క కార్యక్రమాలు నిర్వహించుకోవడం వలన బహుళ అనేక ప్రయోజనాలు కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జీవా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.ప్రభోధు,జట్టు ట్రస్ట్ కో డైరెక్టర్ ఎం.సూకమ్ నాయుడు,కోఆర్డినేటర్ జి.మురళీమోహన్,జి.గోవిందరావు రైతులు తోయక ఆమని,గూడెపు రమణమ్మ, పేకాపు బాగ్యలక్ష్మి,మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాడేరులో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు




● వివిధ గిరిజన సంఘాల నాయకులు ముఖ్య అతిథులు



పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 19:ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం పాడేరు మోదకొండమ్మ ఆలయం వద్ద అల్లూరి సీతారామరాజు జిల్లా ఫోటోగ్రఫీ అలాగే వీడియో గ్రాఫి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి ఈశ్వర్ రావు , గౌరవ అధ్యక్షులు డి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కే సాయికృష్ణా,పాడేరు అధ్యక్షులు పి రామారావు ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముక్తి శేషాద్రి, ఏపీ టీఆర్ఏ అధ్యక్షులు సూర్యారావు కార్యదర్శి మత్యరాజు ఆదివాసీ విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు మహేష్ కార్యదర్శి కృష్ణారావు, మధర్ థెరిసా ప్రిన్సిపల్ ఆనందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో తీయడం అనేది ఒక కల అని దాన్ని మరింతగా బలోపేతం చేయాలని, ఫోటో వీడియో గ్రాఫర్స్ ఆర్థికంగా ఎదిగి వారి కుటుంబాలను సంతోషంగా చూసుకోవాలని అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిలింగ్ 1991 నుంచి దేశంలో ప్రతి ఏటా ఆగస్టు 19న ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకోవడం ప్రారంభించిందని అన్నారు. మనదేశంలో 1840 లోనే ఫోటోగ్రాఫిక్ సంబంధించిన హౌసవాళ్ళు ఉన్నాయని మొట్టమొదటిగా కలకత్తాలో కేలో టైపు అనే ఫోటోగ్రఫీ స్టూడియో స్థాపించారన్నారు. మా తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటుందని వారన్నారు. విశాఖపట్నంలో ఫోటోగ్రాఫిక్ సంబంధించి వివిధ కోర్సులు ఉన్నాయని దానికి ఎవరైనా వెళ్లాలనుకుంటే దానికి మా వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫిక్స్ జిల్లా అధ్యక్షులు ఈశ్వరరావు గౌరవ అధ్యక్షులు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ మాట్లాడుతూ1837లో, నిసెఫోర్ నీప్సే, లూయిస్ దాగ్యురే దాగ్యురే రకం ఫోటోగ్రాఫిక్ వ్యవస్థను కనుగొన్నారు. ఈ పద్ధతిని దాగ్యురే రకం అంటారు. ఈ ఆచరణాత్మక ఫోటోగ్రఫీ పద్ధతిని మొదట కనుగొన్న శాస్త్రవేత్త లూయిస్ దాగ్యురే అతని పేరు తర్వాత, ఈ విధంగా చిత్రాలను తీయడాన్ని దాగ్యురే రకం ఫోటోగ్రఫీ అంటారు. అప్పటి నుండి ఫోటోగ్రఫీలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఆగస్టు 19, 1839న, మొదటి ఫ్రెంచ్ ప్రభుత్వం ఆగస్టు 19ని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. మన అల్లూరి సీతారామరాజు జిల్లాలో మనమందరం కలిసి ఇంత ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు పూల బొకేలు ఇచ్చి సాల్వాతో సత్కరించి మెమొంటోలు అంతకుముందు పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి మోదకొండ మాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

# భూములు రీసర్వే మ్యుటేషన్లు జాప్యం చేస్తే చర్యలు తప్పవు



● జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ

పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 19 : భూములు రీ సర్వే, ముటేష్ ప్రక్రియలో జాప్యం చేస్తే రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి 22 మండలాల తాహశీల్దారులు, సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మ్యుటేషన్లు, ఆధార్ సంబంధిత సమస్యలు, అన్నదాత సుఖీభవ డేటా సమస్యలు, రీసర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలను వారం రోజుల్లో పూర్తి చేయమని గత వారం చెప్పిన నేటికి పూర్తి చేయలేదని పనితీరు ఇలాగే ఉంటే తాహశీల్దారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వి ఆర్ ఓ, విలేజ్ సర్వేయర్లు తాహశీల్దారుల మాట వినక పోతే మెసేజ్ చేయండి వెంటనే సస్పెండ్ చేస్తామని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది, సర్వే సిబ్బందితో రెగ్యులర్గా సమీక్షలు నిర్వహించాలని తాహశీల్దారులకు సూచించారు. రీ సర్వే డేటా ఈనెలాఖరు నాటికి తాహశీల్దార్లు లాగిన్ నుండి సబ్ కలెక్టర్ లాగిన్కి పంపించాలని చెప్పారు. ఈనెల 31వ తేదీలోగా 108 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. హౌస్ సైట్ పట్టాలు రీ వెరిఫికేషన్ చేయాలన్నారు. ఎటపాక, కూనవరం, చింతూరు వి ఆర్ పురం మండలాల్లో హౌస్ సైట్ పట్టాల వెరిఫికేషన్ సక్రమంగా చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. అన్నదాత సుఖీ భవ సమస్యలు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జలపాతాలకు పర్యాటకులను అనుమతించ వద్దన్నారు. కంట్రోల్ రూంలు సక్రమంగా పని చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. చింతూరు డివిజన్ లో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారని అన్నారు. అవసరమైన చోట సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, చింతూరు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు, 22 మండలాల తాహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులకు ఫోటోగ్రాఫర్ యూనియన్ నాయకులు ఘన సన్మానం

పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 19:ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు పాడేరు మోదకొండమ్మ ఆలయం వద్ద అల్లూరి జిల్లా ఫోటో గ్రాఫిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరరావు గౌరవ అధ్యక్షులు కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆదివాసి విలేకరు పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు తగుల మహేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణారావులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష మహేష్ కార్యదర్శులు కృష్ణారావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది గ్రీకు పదం నుండి వచ్చిందని ఫోటో అంటే కాంతి గ్రాఫి అంటే తీసుకోవడం ప్రపంచ ఫోటో దినోత్సవం దీనిని 19 ఆగస్టు న జరుపుకుంటారన్నారు. 1837లో నిసెఫోర్ నీప్సే, లూయిస్ దాగ్యూరె ఫోటో గ్రాఫిక్స్ వ్యవస్థను కనుగొన్నారు అన్నారు. ఫోటో తీయడంలో నైపుణ్యం పెంచుకొని మంచి ఫోటోగ్రాఫర్లుగా ఎదగాలని మరింతగా ఆదాయం వచ్చే విధంగా సమకూర్చుకోవాలని కుటుంబాలను మంచిగా పోషించుకోవాలని వారు అన్నారు ఇంకా ఫోటోగ్రాఫర్లుగా ఎదగాలంటే కొన్ని యూనివర్సిటీల్లో కోర్సులు చేయాల్సి ఉంటుందని దాంట్లో కూడా పాల్గొని మంచి ఫోటోగ్రాఫర్లు ఎదిగి మంచి స్థాయిలోకి ఎదగాలని వారన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచ ఫోటోగ్రాఫిక్ దినోత్సవం జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫిక్స్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థినులకు మంప ఎస్సై శంకర్రావు అవగాహన




కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు19:
బాలికలకు సమాజంలోని మంచి, చెడులపై అవగాహన ఎంతో అవసరమని మంప ఎస్సై శంకర్రావు అభిప్రాయపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలోని కొయ్యూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులతో ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, శక్తి యాప్, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు తదితర ఉమెన్ సేఫ్టీ విషయాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా వారి పిల్లలకు సమాజంలోని మంచి చెడులపై అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక వ్యక్తి.. ఒక ఓటు'ను కాపాడతాం




● అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, డీసీసీ అధ్యక్షుడు శతక బుల్లిబాబు

పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 19:
బిహార్లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) అనేది ఓట్లను దొంగిలించేందుకు వాడుతున్న ఆయుధమని అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డి సీసీ అధ్యక్షులు శతక బుల్లిబాబుఆరోపించారు. రాహుల్ గాంధీ చేపడుతున్న ఓటర్ చోర్ గాంధీ చాడ్ కార్యక్రమానికి మద్దతుగా మంగళవారం పాడేరు మోదకొండ మాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి కొవ్వొత్తులతో నిరాశ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల చోరీని అడ్డుకొని 'ఒక వ్యక్తి.. ఒక ఓటు'ను పరిరక్షించేందుకు మా నాయకుడు రాహుల్ గాంధీ తమ పోరాటం కొనసాగిస్తున్నారని అన్నారు. దానికి మద్దతుగా ఈరోజు ఈ కార్యక్రమం చేయడం జరిగిందని వారు వివరించారు. ఈ మేరకు గత లోకసభ ఎన్నికల్లో ఓటు వేసి.. ప్రస్తుత ఎస్ఐఆర్లో భాగంగా ఓటుహక్కును కోల్పోయిన పలువురితో మాట్లాడిన వీడియోను మా నాయకుడు రాహుల్ గాంధి వాట్సాప్ చానల్లో పోస్ట్ చేశారన్నారు.దేశంలో ఓటు చోరీ జరుగుతోందన్నారు. 2024 లోకసభ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకొన్నవారికి, అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి వారి గుర్తింపు, ఉనికి కూడా లేకుండా భారత ప్రజాస్వామ్యం నుంచే తొలగింపునకు గురయ్యాయని తెలిపారు. వారి పేర్లను రాహుల్ వెల్లడించారు. వారిలో మాజీ సైనికుడు, రైతు అయిన రాజ్మోహన్ సింగ్(70) కూడా ఉన్నారని తెలిపారు. ఓట్ల తొలగింపులో ఈసీ మాజీ సైనికులను వారు వదిలిపెట్టలేదని మండిపడ్డారు. "గత నాలుగైదు ఎన్నికల్లో ఓటు వేసినవారి ఓటుహక్కును కూడా దొంగిలించారు. కారణం అడిగితే.. పైనుంచి ఆదేశాలు ఉన్నాయని చెబుతున్నారు.ఏదో ఒకరోజు ఇండియా కూటమి అధికారంలోకి వస్తుంది, ఓటు చోరీకి పాల్పడ్డందుకు సీఈసీపై, ఇద్దరు ఎన్నికల కమిషనర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి వీరన్న పాడాల్ , వంతల కృష్ణారావు, లకే వెంకటరమణ, సాగెని కృష్ణ పడాలు, బి రాంబాబు, కె ఆదినారాయణ,ఇంచికి చిన్న చారి, వంతల సింహాచలం బోడిగి కృష్ణ కుమారి, బి నర్సయ్య సుబ్రమణ్యం పి రంజిత్ కుమార్, గోపినాద్, కె మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు .

# అభివృద్ధి బాటలో కూటమి ప్రభుత్వం.



బాతుగుడబ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.

గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 19.పెన్ పవర్.గుమ్మలక్ష్మీపురం మండలం.లోవముత బాతుగుడబ బీటీ రహదారి పునర్నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %డు% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి.మంగళవారం నాడు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ.మూలిగూడ ప్రధాన రహదారి నుండి బాతుగుడబ గ్రామం వరకుసుమారుగా 70 లక్షల రూపాయలతో 2.3 కిలోమీటర్లు వరకు బీటీ రోడ్డు పునర్నిర్మాణం జరుగుతుందని మ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వంలో రహదారులకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతుందని ఆమె అన్నారు.కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం,నాయకులు దాసు,ధర్మారావు,లక్ష్మణ్ రావు,మాజీ సర్పంచ్ జ్యోతి,ఎంపీటీసీ త్రివిక్రమరావు,కూటమి నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనల ప్రకారం పరీక్షలు జరుగుతాయి

- అభ్యర్థులు ఎటువంటి ప్రలోభాలకు లోను కావద్దు .
- ఆగస్టు 20 నుండి 24 వరకు కోర్టు ఉద్యోగాలకు పరీక్షలు
- జిల్లా ప్రధాన న్యాయ మూర్తి చిన్నంశెట్టి రాజు .



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఆగస్ట్ 19 :** జిల్లా లోని న్యాయ స్థానాలలో సిబ్బంది నియామకానికి ఆగస్ట్ 20వ తేది నుండి 24వ తేది వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు తెలిపారు. పరీక్షల నిర్వహణపై హై కోర్టు జారీచేసిన సూచనలను చిన్నంశెట్టి రాజు జిల్లా జడ్జి ఛాంబరులో మంగళవారం మీడియాకు వివరించారు. జిల్లా కోర్టులో స్టెనోగ్రాఫర్–%×××%, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఎక్జామినర్, కాపియిస్ట్, డ్రైవర్, రికార్డ్ అసి స్టెంట్, ఆఫీసు సబార్డినేట్ పోస్టులకు పరీక్షలు, నిర్వహిస్తారని, 3 షిఫ్ట్ లలో ఈ పరీక్షలు కంప్యూ టర్ ద్వారా జరుగుతాయని అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్తులు పరీక్షా సమయానికి 15 నిముషాలు ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకో వాలన్నారు. గేటు మూసిన తర్వాత పరీక్ష కేంద్రానికి అభ్యర్థులను అనుమతించరన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఐడి ప్రూఫ్ ను తీసుకురావాలన్నారు. హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవడంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే హెల్ప్ డెస్క్ నంబరు 0863–237252 లేదా ద్వారా సంప్రదించాలన్నారు. పరీక్షలలో అర్హత సాధించిన స్టెనోగ్రాఫర్–%×××%, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, కాపియిస్ట్, డ్రైవర్లకు తరువాత స్కిల్ టెస్ట్ నిర్వహిస్తానన్నారు. దివ్యాంగులైన పరీక్ష రాయలేని వారికి మెడికల్ ఎమర్జెన్సీ వలన పరీక్ష రాయలేని వారికి వారి అభ్యర్థన మేరకు స్క్రైబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నోటి ఫికేషన్ లో ఇచ్చిన నిబంధనల ప్రకారం పరీక్షలు జరుగుతాయని అభ్యర్థులు ఎటువంటి ప్రలోభా లకు లోనుకావద్దని పుకార్లను నమ్మవద్దని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు తెలిపారు.

# ప్రతి ఇంటి నుండి వ్యర్థాలు సేకరణ శత శాతం నిత్యం జరగాలని






- వర్షాల వలన సీజ నల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా
- వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని అధికారులను
- జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి .

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 19 :** ప్రతి ఇంటి నుండి వ్యర్ధాలు సేకరణ శత శాతం నిత్యం జరగాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ కమిషనరు కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజా ఆరోగ్యపు విభాగంపై జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, ఇతర ప్రజా ఆరోగ్య అధికారులతో పాటు టెలి కాన్ఫరెన్స్ లో శాని టరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శిలతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలు కురుస్తున్నందున ప్రజా ఆరోగ్యపు అధికారులు, పారిశుధ్య కార్మికులు నిత్యం చెత్త పేరుకు పోకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి నూరు శాతం చెత్త సేకరణ చేయాలని, చాలా వార్డులలో చెత్త సేకరణ అనుకున్న స్థాయిలో జరగడం లేదని ఆయా శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆరా తీశారు. వర్షాల వలన సీజ నల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటిక ప్పుడు వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్ట ర్లు వారి విధులు పట్ల అంకితభావంతో ఉండి వారి పరిధిలో ఉన్న అన్ని పనులు సక్రమంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. ఆగస్టు 27న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా అనుమతుల కొరకు సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ జివిఎంసి అన్ని జోనల్ కార్యలయాలతో పాటు ప్రధాన కార్యలయం లోను ఇప్పటికే ఏర్పాటు చేసామని, సాధ్యమైనంతవరకు అనుమతుల కొరకు ప్రధాన కార్యాలయము నకు రాకుండా జోనల్ కార్యలయములోనే అనుమతులు ఇచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన జీవీఎంసీ పరిధిలోని గెడ్డలు ఎక్కడా పొంగిపోర్ల లేదని, అందుకు నిత్యం గెడ్డలలోని వ్యర్ధాలను సకాలంలో తొలగించడమే కారణమని తెలిపారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అపరాధ రుసుం సరిగా వసూలు చేయకపోవ డం వలన ప్లాస్టిక్ వినియోగం పెరిగే అవకాశం ఉందన్నారు. దుకాణాల ముందు వ్యర్థాలపై అపరాధ రుసుం వసూలు చేయాలని, నగరంలో ట్రేడ్ లైసెన్సులు కొత్తగా వేయడంపై దృష్టి సారించాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లను ఆదేశిం చారు. నగరంలో మలేరియా, డెంగ్యూ వ్యాధు లు ప్రబలకుండా చూడాలని, వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమలు వృద్ధి చెందకుం డా కావలసిన కెమికల్స్ సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. నగరంలో పందులు, వీధి కుక్కలు, పశువుల నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని, వీధికుక్కల నియంత్రణకు ప్రతిరోజు ఆపరేషన్లు, వ్యాక్సినేషన్స్ వేయాలని ఆదేశించా రు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఆదేశిం చారు. 40వ వార్డు ఏకేసి కాలనీ–1 సచివాల యం శానిటరీ కార్యదర్శి సన్యాసిరావు విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉన్నందున అతనకి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారులు, జీవీఎంసీ బయాలజిస్ట్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శిలు, మలేరియా సిబ్బంది, వెటర్నరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 13 టీడీపి అనుబంధ కమిటీల ఏర్పాటు

- త్వరితగతిన నాయకత్వ నియామకాలు
- టిడిపి మండల అధ్యక్షులు పొత్తురు కొండలరావు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 19:** తెలుగుదేశం పార్టీ గూడెం కొత్తవీధి మండలంలో పార్టీ బలోపేతం మరియు కార్యకర్తల సమీకరణ కోసం మొత్తం 13 అనుబంధ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించబడింది. ఈ కమిటీలకు ప్రతి ఒక్కటిలో 10 మంది సభ్యులు ఉండేలా, వాటిలో ఒక అధ్యక్షుడు, ఇద్దరు ఉపాధ్యక్షులు, ఒక ప్రధాన కార్యదర్శి, ఒక కార్యదర్శి, ముగ్గురు సహాయ కార్యదర్శులు నియమించాల్సిందిగా సూచించబడింది.ఒక్కొక్క అనుబంధ కమిటీకి 10 మంది చొప్పున మొత్తం 130 మంది నాయకులు నియమించాల్సిన అవసరం ఉందని మండల టీడీపీ అధ్యక్షులు పొత్తూరు కొండలరావు పేర్కొన్నారు.

అంగన్వాడీ సెల్, తెలుగుయువత, డాక్టర్ సెల్, టిఎన్ఎస్ఎఫ్ సెల్,వర్తక వాణిజ్య కమిటీ,తెలుగురైతు, క్రిస్టియన్ సెల్,ఐటిడిపి సెల్, బిసి సెల్,తెలుగుమహిళా ఎస్టీ సెల్,మైనార్టీ సెల్, ఎస్సి సెల్, టీఎన్ టియుసి సెల్,ట్రేడర్ సెల్ ఇవి కాకుండా ప్రతి గ్రామానికి అనుబంధ కమిటీలు ఏర్పాటుచేసి, ఒక్కొక్క కమిటీలో ఒక అధ్యక్షుడు, ఒక ప్రధాన కార్యదర్శిను నియమించాలన్నారు.ప్రతి సభ్యుని నుండి సభ్యత్వ నెంబర్ లేదా ఓటర్ ఐడీ నెంబర్ మరియు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకోవాలి అని స్పష్టం చేశారు. పార్టీ పటిష్టత కోసం ఇది అత్యవసరమని, అందరూ పార్టీ పట్ల చిత్తశుద్ధితో స్పందించి త్వరితగతిన కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు.

# జీవీఎంసీ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన స్థాయి సంఘం సభ్యులు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 19 :**

ఇటీవల నూతనంగా ఎన్నికైన జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యులు మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ను కమిషనర్ చాంబర్లో మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూత నంగా ఎన్నికైన స్థాయి సంఘ సభ్యులను అభి నందిస్తూ స్థాయి సంఘానికి వచ్చిన ప్రతి నగరాభివృద్ధి పనులపై క్షుణ్ణంగా స్థాయి సంఘం లో చర్చించి ఆమోదం తెలిపి విశాఖ నగర అభివృ ద్ధికి సహకరించాలని కోరారు.



# భీమిలి లో ప్రింట్ మీడియా అసోసియేషన్ ఏర్పాటు



**బిమిలి, పెన్ పవర్, ఆగస్టు 19 :**భీమిలి ప్రింట్ మీడియా విలేఖరుల సంక్షేమం కోసం భీమిలి ప్రింట్ మీడియా అసోసియేషన్ మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పిఆర్పీ వర్మను (ఆంధ్రజ్యోతి) అధ్యక్షునిగాసభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సుత్తి శ్రీనివాసరావు (విశాలాంధ్ర), ఉపాధ్యక్షుని గా లచ్చుబుగత గణపతి రావు (శ్రీ సూర్య), సహాయ కార్యదర్శిగా ముద్దాడ అప్పల రాజు (న్యూస్ 2020), కార్యనిర్వాహక కార్యదర్శిగా రాజేటి బసవ కృష్ణమూర్తి (మన భీమిలి), కోశాధికారిగా ఆరంగి రోజా (విజన్) ఎన్నికయ్యా రు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పిఆర్పీ వర్మ మాట్లాడుతూ పత్రిక విలేఖరుల గౌరవాన్ని పెంచడంతో పాటు, వారికి సంక్షేమం, ఆరోగ్య భీమాలను కల్పించడం తమ సంస్థ లక్ష్యమని అధ్యక్షుడు పి ఆర్ పి వర్మ తెలియ జేశారు. విలేఖరులంతా నీతి నిజాయితీలతో పని చేయాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా నిబద్ధతతో బాధ్యతను నిర్వహిం చాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పి. రంగధామరావు, డి.వి. చలపతిరావు, కె. చిరంజీవిరావు, ముసునూరి సూర్య శ్రీనివాస్, భాగం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధి కెఎస్ఏ రామయ్య నాయుడు ఆకస్మిక మృతి.



**పరవాడ ( పెన్ పవర్) ఆగస్టు 19:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పోరాటాల యోధుడు ధర్మారాయుడుపేట గ్రామానికి చెందిన కెఎస్ఏ రామయ్య నాయుడు మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. రామయ్య నాయుడు సింహాద్రి ఎన్టిపిసి లో కార్మిక సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘకాలం పాటు కార్మిక సంఘం నాయకులుగా వామపక్ష ఉద్యమాలతో తమ భావాలను పెనివేసుకొని పీడిత తాడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నేతక వ్యవహరించారు. రామయ్యనాయుడు మృతి ఈ ప్రాంత కార్మిక ఉద్యమానికి రాజకీయాలకు తీరని లోటు అని వివిధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

బొగ్గు లారీలు కాలుష్యంపై ఎన్టిపిసి కార్మిక సమస్యలపై అఖిలపక్ష ఉద్యమాలలో పాల్గొని పోరాట స్ఫూర్తిని సాటి చెప్పేవారు. రామయ్య నాయుడు మృతి పట్ల సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ ఘనంగా నివాళు లర్పిస్తుంది అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ తెలియజేశారు. రామయ్య నాయుడు అంత్యక్రియలను గురువారం నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామయ్య నాయుడు మృతికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్మిక సంఘాల నాయకులు సంతాపం తెలియజేశారు.

# 5 వ వార్డ్ సమస్యలపై మేయర్ కు వినతి

- దశాబ్దాల క్రితం వేసి పూర్తిగా మరమ్మత్తులకు
- గుర్రై ఉన్న రోడ్లు,కాలవలను వెంటనే పున: నిర్మించాలని
- వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత

**బిమిలి,పెన్ పవర్, ఆగస్టు 19 :**వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు కు ఐదవ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ మొల్లి హేమలత వినతిపత్రం అందించారు. ము ఖ్యంగా వార్డులో దశాబ్దాల క్రితం వేసి పూర్తిగా మరమ్మత్తులకు గుర్రై ఉన్న రోడ్లు,కాలవలను వెంటనే పున:నిర్మించాలని, శివశక్తి నగర్ నుండి మారికవలస ఐటీ సెజ్ రోడ్డును కలుపుతూ కల్వర్టు మరియు రోడ్డును వెంటనే వేయాలని, బోరవానిపాలెం ప్రధాన రహదారి,కాలువలను పునర్మించాలని, బొట్టవానిపాలెం చెరువును ఆధునికరించాలని, మారికవలస పార్కు స్థలా న్ని అభివృద్ధి చేయాలని అలాగే మారికవలస నుండి ఐటీ సెజ్ కు వెళ్ళే 100 అడుగుల రోడ్లో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయవలసిన అవస రం ఉందని, వార్డులో వీధి లైట్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, ప్రధాన కూడళ్లలో రింగ్ పోల్ లైట్ లు ఏర్పాటు చేయవలసిందిగా, తదితర వార్డు సమస్యలును తెలియజేస్తూ సత్వరమే పరిష్కరించాలని కార్పొరేటర్ హేమలత మేయర్ ను కోరారు. సానుకూలంగా స్పందించి దసలవారీగా వార్డు సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని మేయర్ శ్రీనివాసరావు హామీ ఇచ్చారని కార్పొరేటర్ హేమలత తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.



# వి.మాడుగుల పోలీసుల దాడిలో రూ.16 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

- 16 మందిని అరెస్టు చేసి, 320 కిలోల గంజాయి స్వాధీనం
- ఆటో ఒకటి, మూడు బైకులను స్వాధీనం చేసుకున్న పోలీసులు





**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 19 :** స్థానిక అనకాపల్లి జిల్లా, వి.మాడుగుల పోలీసుల దాడిలో రూ.16 లక్షల విలువైన 320 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఒక ఆటో, మూడు బైకులను సీజ్ చేశారు. పక్కా సమాచారం అందిన నేపథ్యంలో వి.మాడుగుల పోలీస్ స్టేషన్ ఎస్ఐ నారాయణరావు ఆధ్వర్యంలో ఏఎస్ఐ-767 మరియు సిబ్బంది బుద్దరేవు గ్రామ పరిసరాల్లో దాడులు నిర్వహించారు. దాడి సమయంలో, ఆటో %ుూ%31టిడి2387 లోకి 320 కిలోల గంజాయి (16 బ్యాగుల్లో ప్యాక్ చేసి, రూ.16 లక్షల విలువగల లోడ్ చేస్తున్న 16 మందిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎస్డీపీఓ ఎం.శ్రావణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ గంజాయి నిర్మూలన చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ తుయిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థిర మరియు మొబైల్ చెక్‌పోస్టు ఏర్పాటు చేసి, వాహనాలను తనిఖీ చేస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక ఇంటెలిజెన్స్ ఆధారంగా ఈ దాడి జరిగిందని, మొత్తం 16 మందిని అరెస్టు చేసి, 320 కిలోల గంజాయి, ఒక ఆటో, మూడు బైకులు మరియు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్డీపీఓ ఎం.శ్రావణి, కె కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, ఎస్ఐ నారాయణరావు మరియు వారి సిబ్బందిని ప్రశంసిస్తూ నగదు బహుమతులు అందజేశారు.

# కానిస్టేబుల్ జాబ్స్ కు ఎంపికైన అభ్యర్థులకు గమనిక

**జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా సూచన**



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 19 :** విశాఖపట్నం కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఎంపిక ప్రక్రియకు హాజరై సివిల్, ఏపీఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ (పి.ఈ.టి ,పి.ఎం.టి) సెలక్షన్ కాలమందు సమర్పించినవి, మరియు గెజిటెడ్ అధికారితో సంతకం చేయించిన 03 సెట్ల జిరాక్స్ కాపీలు, 03 కలర్ ఫోటోలతో తేది. 2025 ఆగస్టు 22న ఉదయం 7 గంటలకు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ పరేడ్ గ్రౌండ్, కైలాసగిరి, విశాఖపట్నం సిటీ, వద్ద హాజరుకావాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు.

# సింహాచలంలో వైభవంగా తిరువీధి పల్లకి సేవ





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 19 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానంలో మంగళవారం సాయంకాలం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, సింహగిరిపై స్వామివారి తిరువీది పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి, అమ్మవార్లను సుందరంగా అలంకరించి పల్లకిలో ఉంచి, నాదస్వర, వేద మంత్రాలతో బేడా మండపం లో ఊరేగించారు. ?ఆలయ స్థానాచార్యులు, పండితులు, అర్చకుల పర్యవేక్షణలో ఈ పల్లకి సేవ కనుల పండుగగా సాగింది. తిరువీధి పల్లకి సేవలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని పునీతులయ్యారు. పల్లకి సేవ అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ అధికారులు, సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమాలతో సంపాదించిన నిందితుని ఆస్తులు జప్తు



**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 19 :** జిల్లా అనకాపల్లి, రోలుగుంట మండలం, గొల్లపేట గ్రామానికి చెందిన వియ్యపు గోవిందనే వ్యక్తి మీద క్రైమ్ నెంబర్ 44/2025 యు/ఎస్ 20 (బి) (%××%) (సి) 25 ఆర్/డబ్ల్యు 8 (సి) ఆఫ్ ఎన్డిపిఎస్ యాక్ట్ గంజాయి కేసులో 750 కిలోల గంజాయి మరియు ఒక కారు స్వాధీనం చేసి, అతడితో పాటు మరొక నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇతనికి రోలుగుంటతో పాటు నర్సీపట్నం రూరల్, నాతవరం, నర్సీపట్నం టౌన్, గొలుగొండ, మండలాల్లో కూడా పలుకేసుల్లో నిందితుడు అయి ఉన్నాడు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఎన్డిపిఎస్ చట్టంలోని నిబంధనలను అనుసరించి, గంజాయి అక్రమ సాగు లేదా రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులను కూడా జప్తు చేయవచ్చని చట్టం పేర్కొంది. దీని ప్రకారం, కొత్తకోట సిఐ జి.కోటేశ్వరరావు నేతృత్వంలో జరిపిన దర్యాప్తులో నిందితుడు అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించారు. నక్కపల్లి మరియు రోలుగుంట మండలాల్లో సుమారు 1.23 ఎకరాలు వ్యవసాయ భూమిని కొనుగోలు చేసినట్లు తేలింది.

ఈ ఆస్తులపై 2025 జులై 17న కాంపిటెంట్ అథారిటీ, చెన్నై వారికి ఫ్రీజింగ్ ఆర్డర్ (స్తంబన ఉత్తర్వులు) ద్వారా నివేదిక సమర్పించగా, వారు సదరు ఫ్రీజింగ్ ఆర్డర్, స్తంబన ఉత్తర్వులను పరిశీలించి, తదుపరి ఉత్తర్వుల మేరకు సదరు ఆస్తులను జప్తు చేయుటకు ఉత్తర్వులును నిర్దేశించినారు. ఈ ఆస్తులు గవర్నమెంట్ విలువ సుమారు రూ.8 లక్షలు కాగా, మార్కెట్ విలువ సుమారు రూ.40 లక్షలు విలువ ఉంటుందని అంచనా. ఈ సందర్భంగా, అనకాపల్లి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి వ్యాపారం ద్వారా అక్రమ ఆస్తులు కూడగడితే, లేదా అలాంటి ఆస్తులను కొనుగోలు చేసినా, విక్రయించినా, వారిపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కురసాల సత్యనారాయణకు నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 19 :** మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు తండ్రి కీర్తిశేషులు కురసాల సత్యనారాయణ బౌతికయానికి కాకినాడలోని తన నివాసంలో సీనియర్ నాయకులతో కలిసి పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ నివాళు లర్పించారు.

# వైభవంగా శ్రీ స్వామివారి తులసీ దళార్చన







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 19 :** నమో నరసింహ, దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో వైభవంగా స్వామివారి తులసీ దళార్చన జరిగింది. ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు తులసి దళాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. తులసీ దళార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తులు సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా తులసీ దళార్చన అత్యంత వైభవంగా, నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి తులసీ దళార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 19 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో టీడీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్మయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గణబాబు మాట్లాడుతూ

నియోజకవర్గ స్థాయి, మెయిన్ కమిటీ మరియు అనుబంధ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం ద్వారా బూత్ స్థాయి నాయకులలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, పొందిన పథకాలను ప్రజలకు చేరువ చేసినందుకు ప్రతి నాయకులకు, బూత్ ఇంచార్జ లకు, మహిళా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడీ రమణ, గల్లా చిన్న, శరగడం రాజశేఖర్, టీడీపీ నాయకులు బిఎస్ఎన్ మూర్తి యాదవ్, పొరమరశెట్టి సీతారాం, నారిపిన్ని సత్తిరాజు, పెంటకోట అజయ్ బాబు, దాడి రమేష్ నాయుడు, నందవరపు సోములు, బొడ్డేటి విజయ్, సిహెచ్.రామ్మోహన్ నాయుడు, కొరడా శ్రీను, ఉరుకుట్టి హరిబాబు, యలమంచిలి ప్రసాద్, మూర్తి పట్నాయక్, వై.టి.ఆర్, వెంకు మహంతి, ఆయతంశెట్టి గోపాలకృష్ణ, కంపర ఆనంద్, శరగడం అరుణ్ కుమార్, నరవ అనూష, మాత శ్రీను, ఆర్ఆర్, కోటబత్తుల శ్రీను, జోజి, ఉమామహేశ్వరి, ముత్తిరెడ్డి శంకర్, దాడి సురేష్, గవ్వ భాస్కర్, అదరీ గిరి, కందేపల్లి కనకకుమార్, పిడుగు మంగ లక్మి, కొల్లి అప్పారావు, పద్మ, పట్నాల అరుణ్, నాయకులు, బూత్ ఇంచార్జ్ లు పాల్గున్నారు.



## కొండవాలు ప్రాంతాల్లో ఎమ్మెల్యేతో కార్పొరేటర్ పర్యటన





**ఎన్‌ఏడి, పెన్ పవర్, ఆగస్టు 19 :** జీవీఎంసీ 90వ వార్డులో లక్ష్మి నగర్ ఎఫ్. బ్లాక్లో ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు నిర్మించిన రిటైనింగ్ వాల్స్ లను, కొండవాలు ప్రాంతాల్లో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబుతో స్థానిక కార్పొరేటర్ బొమ్మిడి రమణ కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో నారిపిన్ని సత్తిరాజు, యలమంచిలి ప్రసాద్, నరవ అనూష, శరగడం అరుణ్ కుమార్ మరియు కూటమి నాయకులు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ సింహాద్రి అప్పన్న అన్నదాన నిధికి విరాళం

**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 19 :** శ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలం, ?శ్రీవారి అన్న ప్రసాద నిధికి రాంబాబు, సుగుణ దంపతులు భారీ విరాళం ఇచ్చారు. విశాఖపట్నంలోని శంకరమఠానికి చెందిన పి.రాంబాబు, సుగుణ దంపతులు శ్రీవారి నిత్య అన్న ప్రసాదం నిధికి రూ. ఒక లక్షా పదకొండు వేల నూట పదహారులు విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు. ?ప్రోటోకాల్ కార్యాలయంలోని డొనేషన్ కౌంటర్ వద్ద పర్యవేక్షణ అధికారి వెంకటేశ్వరరావు, సీనియర్ సహాయకులు సూర్యనారాయణకు ఈ విరాళం అందజేశారు. ఈ విరాళంపై వచ్చే వడ్డీతో సంవత్సరంలో ఒక రోజు దాతల పేరు మీద భక్తులకు నిత్య అన్న ప్రసాదాన్ని వినియోగించవలసిందిగా దంపతులు ఆలయ అధికారులను కోరారు. ?దాతల ఉదార స్వభావాన్ని అభినందిస్తూ, ఆలయ అధికారులు వారికి స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించి, వేదశ్రవణం చేశారు. ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు దంపతులను స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు. ?ఈ విరాళం ద్వారా వేలాది



మంది భక్తులకు స్వామివారి అన్న ప్రసాదం అందే అవకాశం లభిస్తుందని ఆలయ అధికారులు తెలిపారు.

# గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ ఆగస్టు 19 :**విశాఖ దక్షిణ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నా రు. ఈ మేరకు జనసేన పార్టీ నగర అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభి వృద్ధి సంస్థ సహకారంతో, ఆగస్టు 22న ఉద యం 9 గంటల నుండి ఉమెన్స్ డిగ్రీ కళాశాల (జైలు రోడ్ వద్ద)లో ఈ జాబ్ మేళాజరుగనుంది. జాబ్ మేళా కోసం ప్రత్యేకంగా రూపొందించి న క్యాలెండర్‌ను రాష్ట్ర మంత్రి, పిఎస్‌సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ హరిప్రసాద్, పెందుర్తి ఎమ్మెల్యే రమేష్ బాబు, ఎలమంచిలి ఎమ్మెల్యే విజయ్‌కుమార్, డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి, రాష్ట్ర చైర్మన్ గంగులయ్య తదితర ప్రము ఖులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివా స్ మాట్లాడుతూ, దక్షిణ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దాదాపు 30కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొననున్న ఈ మేళా లో 1000కు పైగా ఉద్యోగ అవకాశాలు లభించ నున్నాయి, అని తెలిపారు.పదవ తరగతిపాస్ లేదా ఫెయిల్ అయినవారు,ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ విద్యార్హతలు ఉన్న యువత ఈ మేళాలో పాల్గొనవచ్చు.జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు 'నైపుణ్యం పోర్టల్' లో ముందుగా రిజిస్టర్ అవుతూ అడ్మిట్ కార్డు తీసుకోవాలి. స్పాట్ రిజిస్ట్రేషన్‌కు కూడా అవకాశం ఉంది. ఆధార్ లింక్ అయిన మొబైల్ నంబర్ అవసరం.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువనేత డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్, సౌత్ ఇన్‌చార్జ్ శివప్రసా ద్ రెడ్డి, నార్త్ ఇన్‌చార్జ్ ఉషాకిరణ్, వెస్ట్ ఇన్‌చార్జ్ ప్రశాంతి, చోడవరం ఇన్‌చార్జ్ రాజు, డాక్టర్ సెల్ చైర్మన్ రఘు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 19 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## శ్రీ స్వామివారి ఆలయానికి "వెండి తీర్థపు" పడిగం బహుకరణ





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 19 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం, విశాఖపట్నం, లలితానగర్, అక్కయ్యపాలెం నివాసి ఎం.వై.సుబ్రహ్మణ్యం తమ భక్తి భావంతో శ్రీ స్వామి వారికి సుమారు 1 కేజీ 264 మిల్లీ గ్రాముల బరువైన వెండి తీర్థపు పడిగంను కానుకగా బహుకరించారు. ఈ విరాళం ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, మరియు పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు సమక్షంలో ఆలయానికి సమర్పించబడింది. ఆలయ సంప్రదాయం ప్రకారం, దాతకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించబడింది. అనంతరం ఆలయ వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం చేసి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. దాత ఈ ఉదార విరాళానికి ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి భక్తి ఇతర భక్తులకు స్ఫూర్తిదాయకమని అభినందించారు. విరివిగా విరాళాలు ఇవ్వండి స్వామివారి కృపకు పాత్రులుకండి ఇవ్వండి.

# రాంబిల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా







**నూతనంగా రిసెప్షన్, కౌన్సిలింగ్ సెంటర్ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ**

**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 19 :** వార్షిక తనిఖీల్లో భాగంగా పరవాడ సబ్ డివిజన్, రాంబిల్లి పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన రిసెప్షన్ మరియు కౌన్సిలింగ్ సెంటర్ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సిబ్బంది, ఫిర్యాదారులకు సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా సహకరించాలని ఎస్పీ కోరారు. మహిళలు, బాల బాలికలపై జరిగే నేరాలు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఎటువంటి అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు. పారిశ్రామిక ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలు పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని, ప్రధాన కూడళ్ళు, వ్యాపార సముదాయాల మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల వద్ద, ప్రజల యొక్క సహకారంతో తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించే లా పటిష్టంగా ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తీవ్రమైన కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. స్టేషను ప్రాంగణంలో గల వాహనాలు ఏ కేసుల్లో సీజ్ చేసినవి, ఎందుకు స్టేషను ప్రాంగణంలో ఉన్నవి అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలకు ఆయా కేసుల వివరాలను ట్యాగ్ చేయాలన్నారు. విచారణ ఇంకా పూర్తికాని కేసులలో విచారణను వేగవంతం చేయాలని, ఛార్జ్ షీట్ త్వరితగతిన వేసి కోర్టు అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన ట్రైల్స్ కి వచ్చేలా చేయాలని అధికారులకు ప్రత్యేకంగా సూచించారు. రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని, ప్రస్తుతం వారు జీవనోపాధికి ఏమేమి పనులు చేస్తున్నారో ఆరా తీశారు. వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

దొంగతనాలు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నివారించేందుకు పగలు, రాత్రి గస్తీలను పునర్వ్యవస్థీకరించి నేరాలు నివారించేందుకు పటిష్ట గస్తీ ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు మరియు సమస్యలు గూర్చి ఆరా తీశారు. జి.ఎం.ఎస్.కే లు అనుసంధానంతో సమస్యాత్మక ప్రాంతాలు మరియు వార్డులలో తరచూ సందర్శించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలు నిర్వహించిన సమయంలో పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ విష్ణు స్వరూప్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సిహెచ్.నర్సింగరావు, ఎస్సై డి.నాగేంద్ర మరియు సిబ్బంది హాజరయ్యారు.






# దివ్యాంగుల పెన్షన్లపై అప్పీల్-మండల అభివృద్ధి అధికారి.

**అరకులోయ పెన్ పవర్ 19:**సంచాలకులు, సెకండరీ హెల్త్ కార్యాలయం,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు దివ్యాంగుల పెన్షన్ అప్పీల్ ప్రక్రియకు అనర్హులుగా నోటీసు అందుకున్న వారు, తాము అర్హులమని భావించినట్లయితే, తమ సమీప మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) లేదా మునిసిపల్ కమిషనర్ను సంప్రదించి, తమ అర్జీని సమర్పించవచ్చునీ. అధికారులు మీ అర్జీని పెన్షన్ పోర్టల్లో అప్లోడ్ చేసి, తదుపరి కార్యాచరణ జరిపించుతారనీ,షెడ్యూల్ ప్రకారం, మిమ్మల్ని ఆసుపత్రికి హాజరుకావాలని కోరుతూ మరో నోటీసు జారీ చేయబడుతుందను ఎక్కడ, ఎప్పుడు అనే వివరాలను నోటీసు ద్వారా మీకు తెలియజేస్తారు. మరిన్ని వివరాలకు సమీప గ్రామ/వార్డ్ సచివాలయ అధికారులను సంప్రదించలని సంచాలకులు సెకండరీ హెల్త్ విభాగం వారు మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

# భీమిలి ఏఎంసీ చైర్మన్ రాష్ట్ర మంత్రిని మర్యాదపూర్వకంగా భేటీ



**పద్మనాభం, పెన్ పవర్, ఆగస్టు 19 :**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను భీమిలి ఏఎంసీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు భీమిలి బూత్ ఇంచార్జ్ సాకరి శ్రీనుబాబు, వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రావు రౌతు నాగరాజు కూడా పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కీలక నాయకులు బివి కృష్ణయ్య, శ్రీకాంత్, మజ్జి శ్రీను, విశాఖ జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్స్ వి.బి. నాయుడు, రాజు, సాగర్, ఆనం దపురం మండల అధ్యక్షులు తమ్మిన అప్పల రాజు, ఉపాధ్యక్షులు బాలు, ప్రధాన కార్యదర్శి మూర్తి పాల్గొన్నారు.పద్మనాభం మండలానికి చెందిన ముఖ్య నాయకులు, బ్యాంక్ పిఏసిఎస్ డైరెక్టర్ కిలారి రమణ, బాలి గోవర్ధన్, ఇతర జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు తదితరులు కూడా హాజరయ్యారు.

ఈ సమావేశం సానుకూల వాతావరణంలో సాగినదిగా సమాచారం. పౌర సరఫరాల శాఖ అభివృద్ధికి సంబంధించి స్థానిక నేతలు మంత్రి తో పలు అంశాలను చర్చించినట్లు తెలిపారు.

# ప్రమాదాల నియంత్రణకు 'ఓవర్ స్పీడ్' వాహనాలపై ప్రత్యేక డ్రైవ్

- గత వారం రోజులుగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన జిల్లా పోలీసులు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, ఆగస్టు 19 :**రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ గారి ఆదేశాలతో రహదారి భద్రత, ప్రమాదాల నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలోని బ్లాక్ స్పాట్స్, హైవేల పై, ముఖ్య కూడళ్ళు వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టి 'ఓవర్ స్పీడ్' తో వెళ్ళే వాహనాలపై కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగస్టు 19న తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ – రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాలతో రహదారి భద్రతకు జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 11 నుండి 17 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా అతివే గంతో వెళ్ళే వాహనాలపై 23 కేసులు నమోదు చేసి, ఈ– చలానాగా రూ.25,665/– లను విధించామన్నారు. స్పెషల్ డ్రైవ్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలోని బ్లాక్ స్పాట్స్ వద్ద వాహన తనిఖీలు చేపట్టామన్నారు. వాహనదారులకు అతివేగంతో వాహ నాలు నడపడం వలన కలిగే అనర్ధాలను సంబంధిత అధికార్లు వాహనదారులకు వివరిస్తూ, కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించాలని,తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్స్ ధరించాలన్నారు. ప్రతీ వాహన దారుడు భద్రత ప్రమాణాలను పాటిస్తూ,

సురక్షితంగా గమ్య స్థానాలు చేరుకోవాలన్నారు. రహదారి భద్రత నియమాలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని వాహనదారులను జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అతివేగంతో వాహ నాలు నడపడం వలన ప్రమాదాలకు గురై, ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్న వాస్తవా న్ని ప్రతీ వాహనదారుడు గుర్తించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ ప్రత్యేక డ్రైవ్ ను విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యా రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించారన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా బూత్ కమిటీలు ఏర్పాటు.




ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.

**అరకులోయ పెన్ పవర్ 19:**వైసీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని,అరకులోయ నియోజకవర్గం మండల పరిధిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ఆధ్వర్యంలో డుంబ్రిగూడ మండల పార్టీ నాయకులు,కార్యకర్తలతో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ

పార్టీ లక్ష్యాలు,బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై వైసీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అరకు నియోజకవర్గంలో వైసీపీ పార్టీ అన్ని విభాగాలు,అనుబంధ సంఘాలకు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.కూటమి పార్టీ వైఫల్యాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలనే ఉద్దేశంతో మరియు పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కమిటీల ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.పార్టీ కోసం చిత్తశుద్ధితో కష్టపడి పని చేసిన వారికి చదువుకున్న యువతకు కమిటీల్లో ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.గ్రామ స్థాయి నుండే సమర్ధులైన వారిని ఎంపిక చేయాలని తెలిపారు. ఆగస్టు 25 లోపు త్వరితగతిన బూత్ కమిటీల ఎంపికను నియోజకవర్గ వ్యాప్తంగా మండల స్థాయి బూత్ కమిటీలు పూర్తి చేయాలని దిశనిర్దేశం చేశారు.

మిటీల్లో స్థానం పొందిన ప్రతి ఒక్కరూ పార్టీ కోసం అంకితభావం,నిజాయితీతో పని చేయాలనీ వారు స్పష్టం చేశారు.

# రౌడీ షీటర్ మరియు సస్పెక్ట్ షీటర్ల ఇళ్లలో తెల్లవారు జామున కార్డన్ సెర్చ్



నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రాత బాగ్చి

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విశాఖపట్నం,ఆగస్టు 19 :**నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రాత బాగ్చి, ఆదేశాల మేరకు నగర పోలీసులు మంగళ వారం నగరంలొ అన్ని ప్రాంతాల్లో గల రౌడీ షీటర్ మరియు సస్పెక్ట్ షీటర్ల ఇళ్లలో తెల్లవారు జామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు.పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్డన్ సెర్చ్ యొక్క ముఖ్య ఉద్దేశం నగరం ఎల్లపుడూ ప్రశాంతముగా ఉండేలా, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నగరం నందు జరుగ కుండా ఉండేలా, అనుమానాస్పద ప్రాంతాల నూ, అనుమానిత వ్యక్తుల కొరకూ,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకై, గంజాయి ఇతర మత్తు పదార్థాలు నగరంలో నిర్వీర్యం చేయడం కోసం, సరైన పత్రాలు లేని వాహనా లు, ఇతర చట్టవ్యతిరేక చర్యలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం. జోన్–01 , జోన్–02 ,



క్రైమ్ విభాగం కలిపి మొత్తం 525 మంది అధికారులు మరియు సిబ్బందితో 103 టీంలుగా ఏర్పడి, ప్రతీ టీమ్ బాడీ వార్న్ లేదా మొబైల్ కెమెరాలను వినియోగిస్తూ, రౌడీ/సస్పెక్ట్ షీటర్ల ఇళ్ళు తనిఖీ చేస్తునప్పుడు ఒక మహిళా పోలీసు కానిస్టేబుల్/హెూం గార్డ్ కూడా ఉండి సుమారు 500 మంది రౌడీ/సస్పెక్ట్ షీటర్ల ఇళ్ల నందు కార్డన్ సెర్చ్ క్షుణ్ణంగా చేయబడినది. తెల్లవారుజామున ఆకస్మికంగా చేపట్టిన ఈ దాడులలో జోన్–01 నందు భీమిలి పరిధిలో రెండు కత్తులు స్వాధీనం చేసుకోవడం జరిగి నది, ఎం.వి.పి పరిధిలో ఒక ఇంట్లో కత్తి, 02.00 కే.జి ల గంజాయిని, ఎం.వి.పి పరిధిలో మరొక ఇంట్లో సరైన లెక్కలు లేని 06 లక్షల 800 రూపాయలు నగదు, 11 తులాల బంగారు ఆభరణాలు, జోన్–02 నందు కంచరపాలెం పరిధిలో 02.5 కే.జి ల గంజాయిని, గోపాలప ట్నం పరిధిలో 11 క్వార్టర్ మద్యం బోటళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగినది, క్రైమ్ వారి సస్పెక్ట్ షీటర్ల ఇళ్ల కార్డన్ సెర్చ్ నందు మూడవ పట్టణ పరిధిలో చోరికి గురైన 04 మొబైల్ ఫోన్లు, నాల్గవ పట్టణ పరిధిలో రెండు హ్యాండ్ గ్లోవ్స్, గోపాలపట్నం పరిధిలో ఒక సస్పెక్ట్ షీటర్ ఇంటిలో ఒక వ్యక్తి గంజాయి సేవిస్తూ పట్టుబడ డం జరిగినది, పై సంఘటనలలో పట్టుబడిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగినది.

# అసాంఘిక శక్తులను రౌడీ షీటర్లను అణిచివేస్తాం:సి ఐ హెచ్ మల్లేశ్వరరావు



ఆరిలోవలో పలు ప్రాంతాలలో పోలీస్ సిబ్బంది సెర్చ్ ఆపరేషన్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 19:** నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విశాఖ నగరంలో పలు ప్రాంతాలలో గంజాయి,రౌడీ షీటర్ల పై ఉక్కు పాదం మోపుతూ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.దానిలో భాగంగా ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధి ఆరిలోవలో మంగళవారం తెల్లవారు నుండి ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో భగత్ సింగ్ నగర్. 40 గజాలు.దుర్గ బజార్ ఎర్నిదుర్గా నగర్.కనకదుర్గ నగర్.న్యూ అంబేద్కర్ నగర్. పలు ప్రాంతాలలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. వారుగుర్తించిన రౌడీషీటర్ల ఇంటికి వెళ్లి సిబ్బందితో తనిఖీ చేపట్టారు.కొన్ని ఇళ్లలలో ఉంటున్న వారి వివరాలు వారు సేకరించారు.గత కొద్ది రోజులుగా తరచు తమ సిబ్బందితో కలిసి పలు వార్డులలో పర్యటిస్తూ ఆకతాయిలను రౌడీ షీటర్లను హెచ్చరించడం జరిగిందని. కొన్ని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక సంఘాలకు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు మరియు సమస్యలను సి ఐ దృష్టికి తీసుకువచ్చారు. గంజాయికి బానిసలైన కొందరు వీధులలో అరాచకాలు సృష్టిస్తున్నారని, కొందరు ఇళ్ల యజమానులు తెలియని వారికి తమఇళ్లను అద్దెకుస్తున్నారని వారి వలన పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, వాహనాలను మితిమీరిన వేగంతో నడుపుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, మత్తులకు బానిసలైన వారు ఏమి చేస్తున్నారో తెలియని స్థితిలో ఉన్నారని ప్రత్యేకంగా కొన్ని కూడళ్లలో కూర్చుని వచ్చి పోయే వారితో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, కొందరు ఆడవాళ్లు కూడా మత్తులకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని,సమీపంలో అటవీ ప్రాంతం ఉండడంతో ఉదయం సాయంత్రం రాత్రులు కూడా అదే కొండలపైకి వెళ్లి మద్యం,గంజాయి సేవిస్తున్నారని, సమీప ప్రాంతంలో ఉన్న వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,స్థానిక మహిళలు సి ఐ కు వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. స్పందించిన ఆయన సమస్యలపై దృష్టి పెడతామని అత్యవసర సమయంలో పాత ఆరిలోవ పోలీస్ స్టేషన్ లో పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన వారు పోలీసులు సహాయం పొందవచ్చునని అన్నారు.ఈ సెర్చ్ ఆపరేషన్లో మహిళా కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



**విశాఖపట్నం ఆగస్టు 19:** నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విశాఖ నగరంలో పలు ప్రాంతాలలో గంజాయి,రౌడీ షీటర్ల పై ఉక్కు పాదం మోపుతూ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.దానిలో భాగంగా ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధి ఆరిలోవలో మంగళవారం తెల్లవారు నుండి ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో భగత్ సింగ్ నగర్. 40 గజాలు.దుర్గ బజార్ ఎర్నిదుర్గా నగర్.కనకదుర్గ నగర్.న్యూ అంబేద్కర్ నగర్. పలు ప్రాంతాలలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. వారుగుర్తించిన రౌడీషీటర్ల ఇంటికి వెళ్లి సిబ్బందితో తనిఖీ చేపట్టారు.కొన్ని ఇళ్లలలో ఉంటున్న వారి వివరాలు వారు సేకరించారు.గత కొద్ది రోజులుగా తరచు తమ సిబ్బందితో కలిసి పలు వార్డులలో పర్యటిస్తూ ఆకతాయిలను రౌడీ షీటర్లను హెచ్చరించడం జరిగిందని. కొన్ని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక సంఘాలకు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు మరియు సమస్యలను సి ఐ దృష్టికి తీసుకువచ్చారు. గంజాయికి బానిసలైన కొందరు వీధులలో అరాచకాలు సృష్టిస్తున్నారని, కొందరు ఇళ్ల యజమానులు తెలియని వారికి తమఇళ్లను అద్దెకుస్తున్నారని వారి వలన పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, వాహనాలను మితిమీరిన వేగంతో నడుపుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, మత్తులకు బానిసలైన వారు ఏమి చేస్తున్నారో తెలియని స్థితిలో ఉన్నారని ప్రత్యేకంగా కొన్ని కూడళ్లలో కూర్చుని వచ్చి పోయే వారితో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, కొందరు ఆడవాళ్లు కూడా మత్తులకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని,సమీపంలో అటవీ ప్రాంతం ఉండడంతో ఉదయం సాయంత్రం రాత్రులు కూడా అదే కొండలపైకి వెళ్లి మద్యం,గంజాయి సేవిస్తున్నారని, సమీప ప్రాంతంలో ఉన్న వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,స్థానిక మహిళలు సి ఐ కు వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. స్పందించిన ఆయన సమస్యలపై దృష్టి పెడతామని అత్యవసర సమయంలో పాత ఆరిలోవ పోలీస్ స్టేషన్ లో పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన వారు పోలీసులు సహాయం పొందవచ్చునని అన్నారు.ఈ సెర్చ్ ఆపరేషన్లో మహిళా కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంజెక్షన్ సక్రమంగా చేయకపోవడంతోనే ఇన్ఫెక్షన్



- బాధితురాలి భర్త ఆరోపణ.
- జరిగిన ఘటనపై సిహెచ్ సి సూపరిండెంట్ తో కలిసి ఆరా తీసిన టిడిపి మండల అధ్యక్షురాలు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 19.**వైద్య సిబ్బంది ఇంజెక్షన్ సక్రమంగా చేయకపోవటంతో తన భార్యకు సెప్టిక్ అయిందని ముంచింగిపుట్టుకు చెందిన నాయకం శంకర్రావు ఆరోపించారని, ఈ వార్త కథనం తెలుసుకొని సి.హెచ్.సి సూపరిండెంట్ తో కలిసి జరిగిన ఘటనపై వివరణ తెలుసుకున్నట్లు మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య) తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రంలో నివాసం ఉంటున్న నాయకం శంకర్రావు తన సతీమణికి వైద్య సిబ్బంది ఇంజెక్షన్ చేయుటలో సక్రమంగా లేకపోవడం వల్లే ఇన్ఫెక్షన్ అయిందని ఆరోపణలు చేయటంతో, జరిగిన ఘటనపై కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి సందర్శించి సూపరిండెంట్ తో కలిసి వివరాలు తెలుసుకున్నమన్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి తగు సూచనలు ఇవ్వాలని, అలాగే శిక్షణ పొందిన సిబ్బందితోనే రోగుల పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. రోగులకు మెనూ సక్రమంగా పెట్టాలని అలాగే సిబ్బంది సమయపాలన పాటించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, వచ్చిన రోగులను బెడ్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. ఈ యొక్క సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ సామల బాబ్జి, యూనిట్ ఇంచార్జ్ కె. సింహాచలం, బూత్ కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, వనుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరిముక్కిపుట్టు పాఠశాలలో జెడ్పీ చైర్పర్సన్ ఆకస్మిక తనిఖీలు

- జడ్పీ చైర్ పర్సన్ కు ఘన స్వాగతం పలికిన పాఠశాల సిబ్బంది
- రేకులు షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు చైర్ పర్సన్ కి వినతి.
- రేకుల షెడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామన్న జెడ్పి చైర్పర్సన్ సుభద్ర.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 19.**మండలంలో గల కరీముఖిపుట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మంగళవారం తనిఖీలు నిర్వహించారు. జెడ్పీ చైర్ పర్సన్ కు పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు. పాఠశాలలో అందుతున్న విద్యపై విద్యార్థినీ విద్యార్థులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుభద్ర విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ.. గతంలో ఒకటి నుండి ఏడో తరగతి వరకు తరగతులు జరిగేవని, ఇప్పుడు ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మార్చడంతో ఎలా ఉందని విద్యార్థులను అడిగారు. దీంతో గతంలో కన్న ఇప్పుడు ఉపాధ్యాయుల సంఖ్య పెరిగిందని, బాగుందని విద్యార్థిని విద్యార్థులు బదులిచ్చారు. పాఠశాలలో 192 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారని, వసతి కొరతగా ఉందని పాఠశాల ఉపాధ్యాయులు చైర్పర్సన్ దృష్టికి తీసుకు వెళ్లారు. రేకుల షెడ్డు ఏర్పాటు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. అంతకుముందు గ్రామంలో ఉన్నత పాఠశాల రావడానికి కృషి చేసిన జెడ్పీ చైర్ పర్సన్ కు పాఠశాల సిబ్బంది దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణమూర్తి, మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు కే గణపతి రావు, వి రామదాసు, ఎస్ఎంసి చైర్మన్, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షుడు పద్మారావు, వైసిపి పార్టీ మండల కార్యదర్శి రాంప్రసాద్, నేతలు అర్జున్, ఆనందరావు, జోగారావు, గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు విజయవంతం

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 19:** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేధో సంపత్తి హక్కులపై జాతీయ సదస్సు ఘనంగా ముగిసిందని చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి అన్నారు. ఈనెల 18, 19 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించిన ఈ సదస్సులో మేధో సంపత్తి హక్కులు, సమాచార సాంకేతికత వంటి అంశాలపై లోతైన చర్చలు జరిగాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన న్యాయవాది వై బాబ్జి మేధో సంపత్తి హక్కుల ప్రాముఖ్యతను వివరించారు. ఆధునిక సాంకేతిక పరిణామాల దృష్ట్యా ఈ హక్కులు ప్రతి ఒక్కరికీ అవసరమని ఆయన స్పష్టం చేశారు. సదస్సులో కళాశాల అధ్యాపకులంతా పత్రికా ప్రజెంటేషన్లు సమర్పించారు. ప్రత్యేకంగా కళాశాల తరఫున ఒక నూతన అధ్యయనం 56 పుటల పుస్తక రూపంలో వెలువడగా, దానిని మేధో సంపత్తి హక్కులలో నమోదు చేయడం జరిగింది. ఇది కళాశాలకు దక్కిన అరుదైన గౌరవమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి పేర్కొన్నారు. వీటితోపాటు విద్యార్థినీ, విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. అధ్యాపకులు, సిబ్బంది, పాత్రికేయ మిత్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# చోడవరంలో సిఐటియు జిల్లా 13 వ మహాసభలు




సిఐటియు నాయకులు గోడపత్రిక ఆవిష్కరణ

**చోడవరం పెన్ పవర్ ఆగస్టు 19:** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) అనకాపల్లి జిల్లా 13వ మహాసభలు సెప్టెంబర్ 6,7, తేదీల్లో చోడవరంలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు తెలియజేశారు. మహాసభల పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది . సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రుత్తల శంకరరావు, కోశాధికారి వి వి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి, ప్రేమ చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు ఎస్వి నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణలు గోడపత్రిక ఆవిష్కరించారు.

ఈ మహాసభలో కార్మికులు, ఉద్యోగులు స్కీమ్ వర్కర్స్ సమస్యలపై గత మూడేళ్ల కాలంలో నిర్వహిస్తున్న పోరాటాలు, ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలు తీసు కోవడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరవుతారని, ఈ మహాసభలు జయప్రదం చేయటానికి ఈ ప్రాంత ఉద్యోగులు కార్మికులు ప్రజలు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు.

గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, రైతులు బకాయిలకై ఇప్పటికే అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహి వస్తున్నామని ఈ ప్రాంతంలో కార్మికులు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ జిల్లాలోనే అతిపెద్ద సంఘంగా సిఐటియు అన్నదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాల నిర్వహిస్తూనే ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగానూ, రాష్ట్రంలో కార్మికులకు 12 గంటలకు పని పెంపుకు వ్యతిరేకంగానూ, స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఫార్మా, ఎస్ ఈ జెడ్, కెమికల్ పరిశ్రమల్లో ప్రమాదాలు అరికట్టాలని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించామన్నారు. ఈ నేపథ్యంలో చోడవరంలో జరుగుతున్న 13వ జిల్లా మహాసభలు ఒక మైలురాయిగా నిలుస్తాయని ఈ మహాసభల జయప్రదంకై అందరూ కృషి చేయాలని కార్మిక వర్గానికి సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.

# ఏకలవ్య సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాము

ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 19.**మండలంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ.. అరుకు నియోజకవర్గం ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ రిజినల్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర ఆదేశాలు మేరకు లబ్బురులో ఉన్న ఏకలవ్య రెసిడెన్సియల్ స్కూల్ లో సందర్శించడం జరిగిందని, విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు అడిగి తెలుసుకున్నమన్నారు. ఈ సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుటకు తన వంతు కృషి చేస్తానని సిబ్బందికి, విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ యొక్క సమావేశం లో పిఎసిఎస్ చైర్మన్ సామల బాబ్జి, మండల మాజీ అధ్యక్షులు బలరాం, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగన్రాయ్, జోలాపుట్ పంచాయితీ మాజీ సర్పంచ్ రామస్వామి, టిడిపి నాయకులు పద్మనాభం, కిరసాని లోకిరామ్, జె. గంగాధర్ , కె. సింహాచలం, నవీన్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు



ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 19:** జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో 16వ నెంబర్ జాతీయ రహదారి గండేపల్లి మండలం మురారి నుండి కిర్లంపూడి మండలం సోమవరం వరకు విస్తరించి ఉందన్నారు. ఈ రహదారి వల్ల మన ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు రోడ్డు గడచిన కాలంలో 30 వేల ప్రమాదాలు జరిగాయని ఆ ప్రమాదాల వల్ల ఐదు వేలకు పైగా ప్రజలు చనిపోయారని ముఖ్యంగా 2003వ సంవత్సరంలో నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో గండేపల్లి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఒక వ్యక్తి నిలుపుదల చేసినందు వలన అదే వ్యక్తి కుటుంబంలో తర్వాత కాలంలో అదే చోట 11 మంది రోడ్డు ప్రమాదంలో మరణించారని అన్నారు. ముఖ్యంగా జేవిఆర్ సెంటర్లో రోజు ప్రమాదాలను బారిన పడి అనేక మంది చనిపోతున్నారని కొద్ది రోజుల కిందట బలభద్రపురం గ్రామానికి చెందిన వ్యక్తి కూడా చనిపోవడం జరిగిందని, జేవిఆర్ సెంటర్ దాటిన తర్వాత వే బ్రిడ్జి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి త్వరీత గతిన పూర్తిచేసి, ప్రమాదాలు నివారించేందుకు నేషనల్ హైవే అథారిటీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జగ్గంపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జికి అటు ఇటు ఉన్న సర్వీస్ అప్రోచ్ రోడ్లు డబుల్ రోడ్లుగా విస్తరించి ట్రాఫిక్ జామ్ ను తగ్గించాలని అన్నారు. ఈ విషయంపై నేషనల్ హైవే అథారిటీ వారు తక్షణం స్పందించాలని అదేవిధంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కారికి, ముఖ్యమంత్రి చంద్రబాబు కి వినతి పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, కుంచే తాతాజీ, బద్ది సురేష్, పిలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ఎఫెక్ట్ : అమెరికాలో మెలోనీ 'నమస్తే'..



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా వైట్‌హౌస్‌లో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ చేసిన చిన్న సంస్కార హావభావం ఇప్పుడు పెద్ద చర్చగా మారింది. భారతీయ సంప్రదాయాన్ని ప్రతిబింబించే 'నమస్తే' అంటూ అధికారులను పలకరించిన ఆమె వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ దృశ్యాన్ని చూసిన నెటిజన్లు "ఇది మోదీ ఎఫెక్ట్" అంటూ కామెంట్లు పెడుతున్నారు.

**వైట్‌హౌస్‌లో మెలోనీ ప్రత్యేక శైలి**

ఉక్రెయిన్ - రష్యా యుద్ధ పరిష్కారంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్%-%జెలెన్‌స్కీ భేటీకి హాజరయ్యేందుకు వైట్‌హౌస్‌కు చేరుకున్న మెలోనీకి ఆతిథ్యమిచ్చిన అధికారులు ముందుగా షేక్‌హ్యాండ్స్‌తో స్వాగతం పలికారు. అయితే ఆమె కేవలం చేతులు కలపడం మాత్రమే కాకుండా భారతీయ శైలిలో రెండు చేతులు జోడించి 'నమస్తే' అన్నారు. ఈ హావభావం చూసిన వారంతా ఆశ్చర్యపోయారు.

**మోదీ ఎఫెక్ట్?**

ప్రధాని నరేంద్ర మోదీ అంతర్జాతీయ వేదికలపై 'నమస్తే'ను ప్రాధాన్యం ఇవ్వడం తెలిసిందే. కరోనా కాలంలోనూ, అధికారిక సమావేశాల్లోనూ ఆయన 'నమస్తే'ను గౌరవప్రదంగా ఉపయోగించారు. అదే ప్రభావం మెలోనీపై పడిందని నెటిజన్లు భావిస్తున్నారు. "ఇది మోదీ ఎఫెక్ట్", "ఇండియన్ కల్చర్ గ్లోబల్ లెవెల్‌లోకి వెళ్ళింది" అంటూ సోషల్ మీడియాలో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఇది తొలిసారి కాదు**

మెలోనీ 'నమస్తే' చెప్పడం ఇదే తొలిసారి కాదు. 2024లో ఇటలీలో జరిగిన జీ7 సమ్మిట్‌లో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డేర్ లేయన్, యూకే ప్రధాని రిషి సునాక్, భారత ప్రధాని మోదీలకు ఆమె నమస్కారం చేసి స్వాగతం పలికారు. ఆ వీడియో కూడా అప్పుడు విపరీతంగా వైరల్ అయ్యింది.

**గ్లోబల్ గుర్తింపు పొందుతున్న భారతీయ సంప్రదాయం**

భారతీయ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా గౌరవం పెరుగుతోంది. 'నమస్తే' అనేది కేవలం అభివాదం మాత్రమే కాకుండా, "నేను నిన్ను గౌరవిస్తున్నాను" అనే అర్థాన్ని ఇచ్చే సంస్కార పద్ధతి. దీనిని మెలోనీ లాంటి అంతర్జాతీయ నేతలు అనుసరించడం భారతీయ సంస్కృతికి పెరుగుతున్న గౌరవానికి నిదర్శనం.

# చైనా-భారత్ సంబంధాల్లో కొత్త పరిణామాలు...!



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్యయుద్ధం ప్రభావంతో భౌగోళిక రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ పరిణామాల మధ్య న్యూఢిల్లీ%-%బీజింగ్ సంబంధాలు కొత్త మలుపు తిరుగుతున్నాయి. ఇరుదేశాల మధ్య ఉన్న వైరాన్ని పక్కనబెట్టి, పరస్పర సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. భారత్‌కు అత్యవసరంగా కావలసిన ఎరువులు, టన్నెల్ బోరింగ్ యంత్ర పరికరాలు , రేర్‌ఎర్త్ ఖనిజాల సరఫరాకు చైనా అంగీకరించడం ఈ భేటీ ముఖ్యఫలితంగా నిలిచింది.

**ఎరువుల సరఫరాలో చైనాపై ఆధారపడుతున్న భారత్**

గత కొన్ని నెలలుగా భారత్‌కు చైనా ప్రత్యేక ఎరువుల ఎగుమతులను నిలిపివేసింది. అయితే ఇతర దేశాలకు మాత్రం అవే ఎరువులను సరఫరా చేయడం గమనార్హం. పండ్లు, కూరగాయలు, ధాన్య పంటల దిగుబడిని పెంచడంలో ఈ ఎరువులు కీలక పాత్ర పోషిస్తాయి. వీటి ఉత్పత్తి సామర్థ్యం భారత్‌లో పరిమితంగానే ఉండటం వల్ల 80 శాతం అవసరాలను చైనాపైనే ఆధారపడాల్సి వస్తోంది.

2023లో భారత్‌కు రావాల్సిన యూరియాను కూడా చైనాకు చెందిన రెండు పెద్ద కంపెనీలు నిలిపివేశాయి. దీంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. తాజాగా వాంగ్‌యీ పర్యటనలో ఎరువుల సరఫరా సమస్యపై జైశంకర్ ప్రస్తావించగా, చైనా ప్రభుత్వం సహకరించేందుకు సిద్ధమని తెలిపింది.

**తైవాన్‌పై భారత వైఖరి స్పష్టత**

తైవాన్ విషయంలో భారత వైఖరిలో ఎలాంటి మార్పు లేదని జైశంకర్ స్పష్టం చేశారు. తైపీలో భారత ప్రతినిధులు కేవలం ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల కోసం మాత్రమే ఉన్నారని ఆయన వాంగ్‌యీకి వివరించారు.

**రాబోయే సమావేశాల ప్రాధాన్యత**

నేడు సరిహద్దు సమస్యలపై ప్రత్యేక ప్రతినిధుల 24వ సమావేశం జరుగనుంది. జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్‌తో వాంగ్‌యీ ఉదయం 11 గంటలకు భేటీ అయ్యారు.. ఈరోజు సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీతో కూడా ఆయన సమావేశమవుతారు.

**ద్వైపాక్షిక సంబంధాలకు ఊపు**

ఇరుదేశాల మధ్య ఏర్పడిన కొత్త అవగాహన ఒప్పందాలు, గత చర్చల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడమే వాంగ్‌యీ పర్యటన ప్రధాన ఉద్దేశమని చైనా వెల్లడించింది. ముఖ్యంగా ఎరువులు, రేర్‌ఎర్త్ మినరల్స్ వంటి కీలక వనరుల సరఫరా పునరుద్ధరణతో భారత్%-%చైనా సంబంధాలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకోవచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

# తంబళ్లపల్లిలో తమ్ముళ్ల కొట్లాట.. ఏం జరుగుతోంది ..!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి నియోజకవర్గంలో టిడిపి నాయకుల మధ్య వర్గ విభేదాలు కొనసాగుతున్నాయి. గత ఎన్నికలకు ముందు తర్వాత కూడా ఈ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయని సీనియర్ నాయకులు చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతానికి తంబళ్లపల్లి నియోజకవర్గంలో వైసిపి విజయం దక్కించుకుంది. దీంతో వచ్చే ఎన్నికల నాటికైనా టిడిపిని బలోపేతం చేయాలని వచ్చే ఎన్నికల నాటికి టీడీపీ విజయం సాధించాలని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. గత రెండు నెలల కిందట జరిపిన చిత్తూరు పర్యటనలో నాయకులకు నిర్దేశం చేశారు.




అప్పట్లో అందరూ సరైనని తలలు ఊపారు. కానీ, ఆ తర్వాత పరిణామాలు గమనిస్తే నాయకుల్లో మార్పు అయితే కనిపించలేదని స్పష్టంగా తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, ప్రస్తుతం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి జయ చంద్రారెడ్డి మధ్య విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో పాటు పార్టీకి నష్టం కలిగించే విధంగా వీరు వ్యవహరిస్తుండడంతో సీనియర్ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఏదైనా చెప్పినా పార్టీ అధినేత తో మేము మాట్లాడుతామంటూ జయ చంద్రా రెడ్డి వర్గీయులు చెబుతున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ తన ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నారనే వాదన వినిపిస్తోంది. గత రెండు నెలల కిందట కూడా ఇరుపాక్షాల మధ్య తీవ్ర వివాదాలు చోటుచేసుకున్నాయి. దీంతో సీఎం చంద్రబాబు పరోక్షంగా వారిని హెచ్చరించారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తున్నారా తన్నుకుంటున్నారా అంటూ తీవ్రంగానే ప్రశ్నించారు. అయినా వారిలో మార్పు రాకపోగా మరింత వివాదాల దిశగా తమ్ముళ్లు పరుగులు పెడుతున్నారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ వర్గీలపై జయ చంద్రారెడ్డి వర్గీయులు దాడి చేశారు.దీంతో నియోజకవర్గంలో టిడిపి రాజకీయాలు చాలా వేడెక్కాయి. ఒకరికి- ఒకరికి పడకపోవడం, ఒకరిపై ఒకరు వివాదాలు వచ్చేలా వ్యవహరించడం, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం అధినేత ఆదేశాలను సైతం పట్టించుకోకపోవడంతో సీనియర్ నాయకులు ఈ వ్యవహారంపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే అన్ని సర్దుకుంటాయని త్వరలోనే చిత్తూరులో పర్యటిస్తానని ఇటీవల చంద్రబాబు సీనియర్ నాయకులకు సమాచారం అందించారు. కానీ, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు గమనిస్తే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోకపోతే పరిస్థితులు మరింత చేజారే అవకాశం ఉందన్నది సీనియర్ నాయకులు చెబుతున్న మాట.మరోవైపు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చంద్రబాబు చెబుతున్నప్పటికీ అటు శంకర్ యాదవ్ వర్గం కానీ ఇటు జయ చంద్రా రెడ్డి వర్గం కానీ కనీసం పట్టించుకోకుండా వ్యవహరించడం మరింత వివాదంగా మారుతోంది. విభేదాలు ఉండొచ్చు లేదా వ్యక్తిగత రాజకీయ కక్షలు ఉండొచ్చు కానీ పార్టీ పరంగా వారు ఈ విధంగా వ్యవహరించడంతో ఇబ్బందులు కొనితెచ్చుకున్నట్టు అవుతోందన్నది సీనియర్ నాయకులు చెబుతున్న మాట. ఇప్పటికైనా నాయకుల పనితీరు మారాలని పార్టీకి ప్రయోజనం కరంగా ఉండే విధంగా వ్యవహరించాలని సీనియర్లు సూచిస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# జెలెన్ స్కీ సూట్ పై ట్రంప్ చమత్కారాలు.. నవ్వులు పూయించాయి



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీల మధ్య జరిగిన తాజా భేటీ ఆసక్తికరమైన పరిణామాలకు వేదికైంది. మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు దారులు వెతికే క్రమంలో శ్వేతసౌధంలో వీరు సమావేశమయ్యారు. ఈ సమావేశం కేవలం గంభీరమైన చర్చలతోనే కాకుండా, హాస్యభరిత వాతావరణాన్ని కూడా సృష్టించింది.

**గత విమర్శ, నేటి ప్రశంస**

ఈ ఏడాది ఫిబ్రవరిలో జెలెన్‌స్కీ, ట్రంప్‌ల మధ్య వైట్‌హౌస్‌లో భేటీ జరిగినప్పుడు జెలెన్‌స్కీ సాధారణ టీషర్ట్‌తో వచ్చారు. ఆ సమయంలో అమెరికా మీడియా ప్రతినిధులు ఆయన డ్రెస్సింగ్‌పై విమర్శలు గుప్పించారు. కన్జర్వేటివ్ రిపోర్టర్ బ్రియాన్ గ్లెన్ నేరుగా "మీరు ఎందుకు సూట్ వేసుకోలేదు? ఇది అమెరికా అత్యున్నత కార్యాలయం. అసలు మీ వద్ద సూట్ ఉందా?" అంటూ వ్యాఖ్యానించారు. దీనికి జెలెన్‌స్కీ స్పందిస్తూ "యుద్ధం ముగిసిన తర్వాత తప్పకుండా సూట్ వేసుకుంటా" అని సమాధానమిచ్చారు.

**తాజా భేటీలో సూట్‌పై చమత్కారాలు**

తాజా సమావేశంలో మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఈసారి జెలెన్‌స్కీ శుభ్రమైన సూట్‌లో వచ్చారు. ఆయన దుస్తులపై ప్రశంసలు కురిసాయి. గతంలో విమర్శించిన రిపోర్టర్ బ్రియాన్ గ్లెన్నే ఈసారి "ఈ సూట్‌లో మీరు అద్భుతంగా కనిపిస్తున్నారు" అంటూ పొగిడారు.

ఇక్కడే ట్రంప్ జోక్యం చేసుకొని హాస్యం పండించారు. "గతంలో మీపై మాటలతో 'అటాక్' చేసింది కూడా ఈ విలేఖరేనండోయ్" అంటూ జెలెన్‌స్కీకి గుర్తు చేశారు. దీనికి జెలెన్‌స్కీ నవ్వుతూ "అవును, నాకు గుర్తుంది. కానీ మీరు మాత్రం అదే సూట్‌లో ఉన్నారు, నేను మాత్రం కొత్తదాన్ని వేసుకున్నాను" అని గ్లెన్‌ను ఉద్దేశించి అన్నారు. దీనితో అక్కడి వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది.

**యుద్ధంపై సానుకూల సంకేతాలు**

ఈ హాస్యభరిత క్షణాల మధ్య ప్రధాన చర్చ మాత్రం యుద్ధం ముగింపు దిశగా సాగింది. ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలకడానికి అవసరమైన చర్యలపై ఇద్దరు నాయకులు సానుకూల ప్రకటనలు చేశారు. ఈ సమావేశం ఒకవైపు శాంతి ప్రయత్నాలకు మార్గదర్శకంగా నిలిస్తే, మరోవైపు జెలెన్‌స్కీ సూట్‌పై జరిగిన చమత్కారాలు ట్రంప్-జెలెన్‌స్కీ మధ్య ఉన్న స్నేహపూర్వక వాతావరణాన్ని ప్రతిబింబించాయి.

# విశాఖ ఉక్కు-వైసీపీ హక్కా.. అదెలా ..!

**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖ స్టీల్ ప్లాంట్ కి సంబంధించి కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు, స్థానికంగా విశాఖ స్టీల్ యాజమా న్యం తీసుకుంటున్న నిర్ణయాలు కార్మికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. పెద్ద ఎత్తున ఉద్యమాలకు దారి తీసిన విషయం తెలిసిందే. ఇప్పటికే 2 ఏళ్లకు పైగా ఇక్కడ కార్మికులు ఉద్యోగులు ఆందోళన నిర్వహిస్తు న్నారు. దీనికి గతంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ చీఫ్ షర్మిల నిరాహార దీక్షకు దిగడం, ఆమెను పోలీసులు అడ్డుకోవడం కూడా జరిగాయి. ఇక ఇప్పుడు ఈ ఉద్యమాన్ని తాము ముందుకు తీసుకువెళ్తామంటూ వైసీపీ నాయకులు తరమీదకు వచ్చారు. రెండు రోజుల కిందట విశాఖ ఉక్కు యాజమాన్యం ఏకంగా ఒకేసారి 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. విశాఖ ఉక్కు కర్మాగారం లోని కీలకమైన విభాగాల్లో మైనింగ్, అదేవిధంగా ఇతర విభాగాలను కూడా ప్రైవేటీకరించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఉద్యోగులు మరింత ఆగ్రహం తో రగిలిపోతున్నారు. ఇప్పటికే చాలా వాటిని ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేశారని, ఇప్పుడు 34 కీలక విభాగాలను కూడా ప్రైవేటీకరించడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వైసిపి దీనిని అందిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. వైసిపి మాజీ ఎంపీ ఒకరు మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు కార్మికులకు తమ అండగా నిలబడతామని ఉద్య మాన్ని తీవ్రతరం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తాజాగా ఇచ్చిన నోటిఫికేషన్ పై ఉద్యోగ సంఘాలు, కార్మికులు సదరు మాజీ ఎంపీని కలిసినప్పుడు ఆయన ఈ వ్యాఖ్యలు చేయటం గమనార్హం. అయితే ఇది ఆయన వ్యక్తిగతమా లేక పార్టీ పరంగా తీసుకుని నిర్ణయిమా అంటే పార్టీ పరంగానే నిర్ణయం తీసుకుంటామని చెప్పడం మరో విశేషం. నిజానికి వైసిపి హయాంలోనే విశాఖ ఉక్కు




కర్మాగారం ప్రవేటీరణకు సంబంధించిన అడుగులు పడ్డాయి. అప్పట్లో ఉద్యమాలను వ్యతిరేకించిన నాయకులు ఇప్పుడు ఉద్యమాలకు సిద్ధమవుటం రాజకీయంగా ఆసక్తిగా మారింది. అంతేకాదు అప్పట్లో జగన్ కేవలం లేఖలు రాసి ప్రైవేటీకరణ కాకుండా చూడండి అని సుతిమెత్తని మాటలతో సరిపెట్టారు. కానీ, ఇప్పుడు ఏకంగా ఉక్కు ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నామ ని ప్రకటించటం వెనుక రాజకీయ వ్యూహాలు ఉన్నాయన్నది స్థానికంగా జరుగుతున్న చర్చ. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు విషయాన్ని వైసిపి భుజాన వేసుకుంటుందా అనేది ఆసక్తిగా మారింది. ఒకప్పుడు కాదని, ఇప్పుడు వద్దని చెబుతుండడం వెనక కచ్చితంగా రాజకీయ ప్రయోజనాలు ఉంటాయ న్నది రాజకీయ విశ్లేషకులు కూడా అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగులకు మద్దతు ఇవ్వడం లేదా విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవడం వరకు తప్పు లేదని, కానీ దీనిని రాజకీయ కోణంలో చూడడం ద్వారా ఎవరికీ ప్రయోజనం ఉండదని వారు చెబుతున్నారు.

ప్రస్తుతం దీనిపై వైసీపీ అధికారి కంగా ఎలాంటి ప్రకటన చేయకపోయినా మాజీ ఎంపీ చేసిన వ్యాఖ్యలను బట్టి, పార్టీలో ఆయనకు ఉన్న స్థాయిని బట్టి చూస్తే ఖచ్చితంగా విశాఖ ఉక్కును రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకునేందు కు వైసిపి సిద్ధపడుతోందన్నది కనిపిస్తోంది. మరి భవిష్యత్తులో ఏం జరుగుతుంది? ఇది ఏ మేరకు ఆ పార్టీకి మేలు చేస్తుంది? అదే సమయంలో నిజంగానే విశాఖ ఉక్కుపై వైసీపీ ప్రేమతోనే ఉద్యమాలకు సిద్ధమవుతోందా? అనేది చూడాలి.

# చివరి 7 మ్యాచ్‌ల్లో 67 పరుగులు.. ఆసియా కప్‌కు గోల్డెన్ ఛాన్స్ అంటే ఇతనిదే



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఫినిషర్ గా పేరు తెచ్చుకున్న రింకూ సింగ్ కు ఆసియా కప్ లో చోటు దక్కించుకున్నాడు. పేలవ ఫామ్ లో ఉన్న రింకుకి చోటు దక్కడం కాస్త ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే రింకూ టీ20 రికార్డ్ ఏడాది నుంచి ఘోరంగా ఉంది. ఫినిషర్ గా రింకూకు సెలక్టర్లు మరొక అవకాశాన్ని ఇచ్చినట్టు తెలుస్తోంది. అయ్యర్, జైశ్వాల్ సూపర్ ఫామ్ లో ఉన్న వీరికి దక్కని అవకాశం ఈ ఉత్తర ప్రదేశ్ ఆటగాడికి దక్కింది. 2023 ఐపీఎల్ సీజన్ లో రింకూ సింగ్ ఒక్కసారిగా స్టార్ ఆటగాడి లిస్టులోకి చేరాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో వరుసగా ఐదు సిక్స్‌లు కొట్టి కోల్‌కతా జట్టును గెలిపించి ఒక్కసారిగా వైరల్‌గా మారిపోయాడు.

ఈ ప్రదర్శనతో అనూహ్యంగా టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చి తనకు తాను నిరూపించుకున్నాడు. నిలకడగా ఆడుతూనే వేగంగా పరుగులు చేస్తూ ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు తరపున ఎన్నో మ్యాచ్ లు గెలిపించిన రింకూ.. భారత జట్టులోనూ అంతే నిలకడగా రాణించాడు. ఇండియా తరపున తొలి 19 ఇన్నింగ్స్ ల్లో 59.87 సగటు..175.45 అద్భుతమైన స్ట్రైక్-రేట్‌తో 479 పరుగులు చేశాడు. వీటిలో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే 2024 నుంచి రింకూ కెరీర్ ఒక్కసారిగా దిగజారిపోయింది. ఒకవైపు ఐపీఎల్ లో ఘోరంగా విఫలం కావడంతో పాటు మరోవైపు భారత జట్టులోనూ తన పేలవ ఫామ్ ను కొనసాగించాడు.

రింకూ సింగ్ చివరి 7 టీ20 మ్యాచ్ లు చూసుకుంటే 13.40 సగటుతో కేవలం 67 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అతని స్ట్రైక్ రేట్ (101.51) కూడా దారుణంగా ఉంది. సౌతాఫ్రికా టూర్ లో 9.33 సగటుతో 28 పరుగులు మాత్రమే చేశాడు. వరుసగా తుది జట్టులో అవకాశాలిస్తున్నా ఉపయోగించుకోలేకపోయాడు. ఐపీఎల్ ప్రదర్శన చూసుకున్నా దారుణంగా ఉంది. చివరి రెండు సీజన్ లలో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. 2024లో 18.66 సగటుతో 168 పరుగులు మాత్రమే చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో 29.42 యావరేజ్ తో కేవలం 206 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. ఆసియా కప్ రింకూకు చివరి ఛాన్స్. ఈ టోర్నీలో రింకూ నిరూపించుకోకపోతే అతని టీ20 కెరీర్ ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

# అయ్యర్, జైశ్వాల్‌తో పాటు మరో నలుగురు స్టార్ క్రికెటర్లపై వేటు.. కారణమిదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా కప్ కోసం ప్రకటించిన భారత స్క్వాడ్ లో సెలక్టర్లు ఎలాంటి ప్రయోగాలు చేయలేదు. ఫామ్ లో ఉండి నిలకడగా రాణించిన 15 మందిని ఎంపిక చేశారు. మంగళవారం (ఆగస్టు19)సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిన 15 మంది జట్టులో దాదాపు యంగ్ క్రికెటర్లకే చోటు కల్పించారు. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు ఈ టోర్నీ జరగబోతుంది. ఈ కాంటినెంటల్ టోర్నీకి మరో 20 రోజుల సమయం ఉంది. 2026లో జరగబోయే టీ20 వరల్డ్ కప్ ను దృష్టిలో పెట్టుకొని ఈ జట్టును ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. 15 మంది జాబితాలో శ్రేయాస్ అయ్యర్ తో పాటు, యశస్వి జైశ్వాల్, వాషింగ్ టన్ సుందర్ లకు దురదృష్టవశాత్తు చోటు దక్కలేదు. వీరితో పాటు కొంతమంది స్టార్ క్రికెటర్లను సెలక్టర్లు పక్కన పెట్టారు. వారెవరో ఇప్పుడు చూద్దాం.

**రిషబ్ పంత్:**

ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ లో గాయపడిన పంత్ సర్జరీ నుంచి తప్పించుకున్నాడు. మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో గాయపడిన రిషబ్.. ఓవల్ లో జరిగిన ఐదో టెస్టుకు దూరమయ్యాడు. కాలికి తీవ్ర గాయం కావడంతో మొదట సర్జరీ అవసరమని భావించినా.. ఆ తర్వాత ఆ అవసరం లేదని డాక్టర్లు కన్ఫర్మ్ చేశారు. గాయపడిన పంత్ కు 6 వారాల రెస్ట్ అవసరమని వైద్యులు సూచించారు. దీంతో పంత్ సెప్టెంబర్ లో జరగబోయే ఆసియా కప్ కు దూరమయ్యాడు. ఒకవేళ పంత్ ఫిట్ గా ఉండి ఉంటే జితేష్ శర్మ స్థానంలో చోటు సంపాదించేవాడు.

**కేఎల్ రాహుల్:**

భారత వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఆసియా కప్ కు సెలక్ట్ కాలేదు. కుర్రాళ్లతో పోటీ కారణంగా రాహుల్ కు జట్టులో అవకాశం దక్కనట్టు స్పష్టంగా తెలుస్తోంది. ప్రస్తుతం యంగ్ టీమిండియా టీ20ల్లో అదరగొడుతుంది. అనుభవజ్ఞుడైన రాహుల్ లేకపోయినా ఆ ప్రభావం జట్టుపై పడే అవకాశం లేదు. వికెట్ కీపర్ గా సంజు శాంసన్ తొలి ఆప్షన్ కాగా.. జితేష్ శర్మ బ్యాకప్ కీపర్ గా ఎంపికయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో రాహుల్ అద్భుతంగా రాణించినా అనుభవం కంటే సెలక్టర్లు కుర్రాళ్లకు ఎక్కువగా అవకాశాలు ఇస్తున్నారు.

**మహమ్మద్ సిరాజ్:**

హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ కు సైతం ఆసియా కప్ లో చోటు దక్కించుకోలేకపోయాడు. స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఆసియా కప్ కు అందుబాటులో ఉన్నాడు. బుమ్రాతో పాటు టీ20 స్పెషలిస్ట్ అర్షదీప్ సింగ్ జట్టులో తుది జట్టులో ఉండడం ఖాయం. వీరికి బ్యాకప్ గా యంగ్ పేసర్ హర్షిత్ రానా స్క్వాడ్ లో చోటు దక్కింది. ఇటీవలే ముగిసిన ఇంగ్లాండ్ సిరీస్ లో సిరాజ్ అద్భుతంగా రాణించి టాప్ వికెట్ టేకర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. ఏడాది కాలంగా భారత టీ20 జట్టులో సిరాజ్ కొనసాగకపోవడం మైనస్ గా మారింది. ఈ ఏడాది ప్రారంభంలో ఛాంపియన్స్ ట్రోఫీలో చోటు దక్కించుకోలేకపోయిన సిరాజ్ కు మరోసారి నిరాశే ఎదురైంది.

**మహమ్మద్ షమీ:**

టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ ఆసియా కప్ లాంటి మెగా టోర్నీకి సెలక్ట్ అవుతాడని భావించినా అది జరగలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బుమ్రా లేకపోవడంతో షమీని ఎంపిక చేశారు. ఈ టోర్నీలో 5 మ్యాచ్‌ల్లో 9 వికెట్లు పడగొట్టి పర్వాలేదనిపించాడు. అయితే వన్డే ఫార్మాట్ కావడం.. బుమ్రా కూడా లేకపోవడంతో షమీకి ఛాన్స్ దక్కింది. ప్రస్తుతం టీ20 ఫార్మాట్ లో షమీని నమ్ముకునే పరిస్థితిలో భారత యాజమాన్యం లేనట్టు తెలుస్తోంది. అతని ఫిట్ నెస్ తో పాటు వయసు పొట్టి ఫార్మాట్ కు సహకరించడం కష్టం. 2025లో షమీ భారతదేశం తరపున 2 టీ20 మ్యాచ్ లు ఆడాడు. 5.3 ఓవర్లు బౌలింగ్ చేసి 9.43 ఎకానమీతో 3 వికెట్లు పడగొట్టాడు.

# నాని బాక్సాఫీస్.. ఇప్పటికే 400 కోట్లు ఉందంటే..

ఆషికా రంగనాథ్‌తో సింప్లిసిటీ దాని బెస్ట్



టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోల మధ్య కఠినమైన పోటీ నడుస్తున్న సమయంలో నాని మాత్రం తన ప్రత్యేకమైన స్థాయిని సాధించుకున్నాడు. వరుసగా సినిమాలు చేస్తూ, విభిన్న కథలను ఎంచుకుంటూ, బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించడంలో నాని ఎప్పుడూ ముందుంటున్నాడు. డిసాస్టర్ అయిన కొన్ని సినిమాల తర్వాత కూడా ఆయన తన క్రేజ్‌ను కొనసాగించడం విశేషం.

ఇటీవల నాని చేసిన నాలుగు సినిమాలు కలిపి ఏకంగా 400 కోట్ల గ్రాస్ వసూలు చేశాయి. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం, హిట్ 3 సినిమాలు కలిపి ఈ అద్భుతమైన రికార్డును సాధించాయి. దాంతో మీడియం రేంజ్ హీరోల్లో నానిని అందుకోవడం మిగతావారికి సాధ్యం కావడం లేదు.

**బ్లాక్‌బస్టర్ల లెక్కలు**

దసరా సినిమా 115 కోట్ల గ్రాస్ వసూలు చేయగా, హాయ్ నాన్న 74 కోట్ల మార్క్ చేరింది. ఆ తర్వాత సరిపోదా శనివారం 100 కోట్ల గ్రాస్‌తో నానిని మరింత ఎత్తుకు తీసుకెళ్లింది. తాజాగా హిట్ 3 సినిమా 111 కోట్ల గ్రాస్ సాధించింది. ఈ నాలుగు సినిమాల కలిపి లెక్క 400 కోట్లకు పైగా వెళ్లి నానిని మీడియం రేంజ్ హీరోల్లో లీడర్‌గా నిలిపింది.

**అతిపెద్ద బడ్జెట్ మూవీ ప్యారడైజ్**

ఇక ఇప్పుడు నాని తన కెరీర్‌లోనే అతిపెద్ద బడ్జెట్ మూవీ 'ది ప్యారడైజ్'లో నటిస్తున్నాడు. సుధాకర్ చెరుకూరి



నిర్మాణంలో, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. జడల్ అనే పాత్రలో నాని నెవ్వర్ బిఫోర్ లుక్‌లో కనబడబోతుండటంతో ఫ్యాన్స్‌లో భారీ హైప్ క్రియేట్ అయింది.

**ఇండస్ట్రీలో టాక్ ఏమిటంటే**

ప్యారడైజ్ సినిమాతో నాని కనీసం 200 కోట్ల గ్రాస్ మార్క్‌ను ఈజీగా చేరుకుంటాడని ఇండస్ట్రీలో బలమైన టాక్ వినిపిస్తోంది. సినిమాకు కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉంటే 300 కోట్ల వరకు కూడా వెళ్లే ఛాన్స్ ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఎనిమిది భాషల్లో రిలీజ్ అవ్వడం వలన ప్యారడైజ్ పాన్ ఇండియా లెవెల్‌లో మంచి బాక్సాఫీస్ రేంజ్ చూపిస్తుందని అంచనా. ఇప్పటి వరకూ సాధించిన 400 కోట్ల మార్క్‌తో పాటు, రాబోయే ప్యారడైజ్ విజయం సాధిస్తే నాని రేంజ్ మరో లెవెల్ కు వెళ్తుందని చెప్పవచ్చు. మీడియం రేంజ్ హీరోలలో మాత్రమే కాకుండా, టాప్ స్టార్ల సరసన కూడా నిలిచే అవకాశం ఉందని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి.

తాజా పసుపు నేపథ్య స్నాప్‌లలో ప్రగ్యా నయన్ అబ్బురపరుస్తుంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com